# మనం ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్

శనివారం | 01 | ఏప్రిల్ | 2023 | పేజీలు : 11






# జగదభి రాముడికి మహాపట్టాభిషేకం



- హాజరైన గవర్నర్ తమిళి సై
- తిలకించి పులకించిన భక్తజనం

**భద్రాచలం, మార్చి 31 (మనం న్యూస్) :** భద్రాచలం కళ్యాణ రాముడు రాజాధిరాజుగా మారి శుక్రవారం పట్టాభిషేకుడై భక్తులకు కనువిందు చేశారు. తిరుకళ్యాణ మహోత్సవంలో భాగంగా శుక్రవారం నాడు భద్రాద్రి రామయ్య మహా పట్టాభిషేకం కన్నుల పండుగ జరిగింది .మిథిలా ప్రాంగణంలో జరిగిన ఈ వేడుక అత్యంత భక్తిభావంతో ఆహ్లాదకరంగా సాగింది . రామాలయం నుంచి శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని ఊరేగింపుగా మిథిలా స్టేడియం లోకి తీసుకు వచ్చారు అక్కడ స్వామివారిని వేంచేయింపజేసి అర్చకస్వాములు ప్రత్యేక పూజలు చేశారు .స్వామివారికి పాదుకలు,రాజదండం ,స్వర్ణ కిరీటం ,ధనుర్బాణాలు 2లో...

### భారీ వర్షాలు, రాళ్ల వాన కారణంగా నష్టపోయిన పంట వివరాలు

# రైతుల వారీగా సేకరించాలి



**– జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్**

**ఖమ్మం, మార్చి 31 (మనం బ్యూరో) :** జిల్లాలో భారీ వర్షాలు, రాళ్ల వాన కారణంగా నష్టపోయిన పంట వివరాలు రైతుల వారీగా సేకరించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కార్యాయ భవన సముదాయ సమావేశ మందిరంలో పంట నష్ట వివరాలు సేకరణకు సంబంధించి వ్యవసాయ విస్తరణ అధికారులతో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ సమీక్షించారు. రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాలు, రాళ్ల వానలకు దెబ్బతిన్న పంటలకు ఎకరానికి 10 వేల రూపాయల చొప్పున నష్టపరిహారం అందించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నిర్ణయించారని, మన జిల్లాలో ప్రాథమిక అంచనా ప్రకారం 8313 ఎకరాలలో భారీ వర్షానికి, రాళ్ల వానకు పంటలు దెబ్బతిన్నాయని తెలిపారు. వ్యవసాయ విస్తరణ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతుల వారీగా పంట నష్టం అంచనాలను రూపొందించా లని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం 33% కంటే అధికంగా నష్టపోయిన పంట పొలాలను గుర్తించాలని, పంట నష్టం అంచనా వేయడంలో వ్యవసాయ విస్తరణ అధికారులు పూర్తి పారదర్శకతతో, సంపూర్ణ బాధ్యత వహించాలని, ప్రతి మండల, క్లస్టర్ స్థాయిలలో జిల్లా స్థాయి అధికారులు పంట నష్ట వివరాలు పర్యవేక్షించాలని, సంపూర్ణ వివరాలతో కూడిన నివేదికను హార్డ్, సాఫ్ట్ కాపీలు ఏరోజుకారోజు అందించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం పట్టాదార్ రైతులతో పాటు కౌలు రైతులకు సైతం నష్టపరిహారం అందించాలని నిర్ణయించిందని, పంట నష్ట వివరాలు సేకరించే సమయంలో అక్కడ 2లో...

## అన్ని శాఖల సమన్వయంతో శ్రీరామనవమి మహోత్సవాలు విజయవంతం : కలెక్టర్ అనుదీప్

వివరాలు 6లో..

## దేశంలో పెరిగిన నిరుద్యోగం

- పెద్ద ఎత్తున ఖాళీలు
- భర్తీ చేయని కేంద్ర ప్రభుత్వం
- నిరుద్యోగుల జీవితాలతో కేంద్రం చెలగాటం
- సత్వరమే అన్ని పోస్టులను భర్తీ చేయాలి
- బిఆర్ఎస్ లోక్‌సభా పక్ష నాయకులు నామ నాగేశ్వరరావు డిమాండ్

వివరాలు 6లో..

# గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

## తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి పగిడికత్తుల రామదాస్




**తిరుమలాయపాలెం, మార్చి 31 (మనం న్యూస్) :** గ్రామపంచాయతీ కార్మికులకు గత నాలుగైదు నెలల నుంచి పెండింగ్లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని తిరుమలాయపాలెం ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఎంపీడీవో జయరాంకు వినతిపత్రం అందజేయడం జరిగింది.అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఐ ఎఫ్ టి యు తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్ యూనియన్ జిల్లా కార్యదర్శి పగిడికత్తుల రామదాస్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో 589 గ్రామపంచాయతీలో సుమారు 2000 మంది పైగా పారిశుధ్య కార్మికులు వారితో పాటు నీటి సరఫరా విద్యుత్తు,బిల్లు కలెక్టరు తదితరులు పనిచేస్తున్నారు. వీరికే గత నాలుగైదు నెలలుగా వేతనాలు అందక అర్ధ ఆకలితో కుటుంబాలు అల్లాడుతున్నాయి. వెంటనే కేసీఆర్ ప్రభుత్వం నిధులను విడుదల చేయాలని, గ్రామపంచాయతీ అంటే ప్రభుత్వమే అని భావిస్తున్నారు గ్రామాన్ని శుభ్రం చేసూ ్తపని చేస్తున్నారు. గ్రామపంచాయతీ కార్మికులకు కూడా 30% పిఆర్సి అమలు చేస్తామన్నా కేసీఆర్ తన మాటలు నిలబెట్టుకోవాలని గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుతున్నా కార్మికులను వారికి సామాజిక భద్రత కల్పించాలని పని భారం తగ్గించి అదనం సిబ్బందిని తీసుకోవాలని జీవో నెంబర్ 60 అమలు చేయాలని మల్టీ పర్పస్ విధానం రద్దు చేయాలని గ్రామపంచాయతీ వర్కర్స్ పని భద్రత కోసం వేతనాలు పెంచడం కోసం కార్మికులహక్కుల కోసం రానున్న రోజుల్లో ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తామని అని పాలక ప్రభుత్వాలనే హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు మీగడ సైదులు కార్యదర్శి ఎల్లయ్య, రమేష్, గణేష్ బిక్షం పుల్లయ్య బి రమేష్ రామయ్య యేసు తదితరులు పాల్గొన్నారు.

# జగదభిరామునికి...

(మొదటి పేజీ తరువాయి)

చేశారు మంగళ హారతులు ఇచ్చారు. వివిధ రకాల పారాయణలు పఠించారు. శ్రీరామ పట్టాభిషేకం వేడుక జరుగుతున్నంతసేపు భక్తులు రామనామ చేశారు. పట్టాభి రాముని తిలకించి అశేష భక్తజనులు పునీతులయ్యారు పట్టాభిషేకం ముగిసిన తర్వాత భక్తులపై పుణ్య నది జలాలు చల్లారు. ఈ మహా పట్టాభిషేకానికి రాష్ట్ర గవర్నర్ తమిళి సై హాజరై స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు ముందుగా రోడ్డు మార్గాన భద్రాచలం చేరుకున్న గవర్నర్, ముందుగా రామాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడినుంచి మిథిలా ప్రాంగణంలోని స్వామివారి మహా పట్టాభిషేకం లో పాల్గొన్నారు. ఈ వేడుకల్లో మంత్రి సత్యవతి రాథోడ్ జిల్లా కలెక్టర్ అనుదీప్ ఎస్పి వినీత్ టెంపుల్ ఈవో తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలు కారణంగా...

(మొదటి పేజీ తరువాయి)

ఎవరైనా రైతులు కౌలు చేస్తున్నారో పరిశీలించాలని, పొలం కౌలులో ఉన్నట్లయితే కౌలు రైతుల బ్యాంకు ఖాతా వివరాలు సేకరించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. రైతుల వివరాల సేకరణను స్వయంగా వ్యవసాయ విస్తరణ అధికారులే చేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్ జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల , సహాయ వ్యవసాయ సంచాలకులు, వ్యవసాయ శాఖ విస్తరణ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ఉత్తమ ఫలితాలు సాధించండి.

## 'పది' వీడ్కోలు సమావేశంలో 'ముళ్లపాటి'..

**వైరా, మార్చి 31(మనం న్యూస్) :** కష్టపడి ఇష్టపడి చదివి పది పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని వైరా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ముల్లపాటి సీతారాములు సూచించారు. వైరా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు ఏర్పాటుచేసిన వీడ్కోలు సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా వార్షిక పరీక్షలు రాసి మీ తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలతో పాటుగా వైరా మండలానికి ముఖ్యంగా వైరా మున్సిపాలిటీకి మంచి పేరు తీసుకొని రావాలని, మీ భావి జీవితానికి పదో తరగతి ఒక పునాది లాంటిదని, ఇక్కడి నుంచే మీ జీవితం ప్రారంభమవుతుంద నీ అన్నారు కాబట్టి మీ భావి జీవితం విద్యారంగంలో ఎంతో ఉన్నత స్థాయికి ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రంగారెడ్డి బి ఆర్ఎస్ పార్టీ పట్టణ నాయకులు మరి కంటి శివ ఉపాధ్యాయులు పాల్గొన్నారు



# స్థల పరిశీలన..

**వైరా, మార్చి 31(మనం న్యూస్) :** వైరా మున్సిపాలిటీ పరిధి మూడో వార్డు నందు సుమారు కోటి రూపాయల నిధులతో ఏర్పాటు చేయబోయే దోబీ ఘాట్ కోసం శుక్రవారం స్థల పరిశీలన చేశారు మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు మున్సిపల్ కమిషనర్ అనిత మూడో వార్డ్ కౌన్సిలర్ ఏదునూరి పద్మజ సీనియర్ నాయకులు 12వ వార్డు కౌన్సిలర్ వనమా విశ్వేశ్వరరావు ఏదునూరి శీను మడికంటి శివ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# యాదాద్రి క్షేత్రంలో అమ్మవారికి ఉంజన్ సేవోత్సవం

## 15 రోజుల హుండీ ఆదాయం ఒక కోటి 23 లక్షలు........

**యాదగిరిగుట్ట, మార్చి 31 (మనం న్యూస్ ):** యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో సువర్ణ పుష్పార్చనలు అండాల అమ్మవారికి ఉంజల్ సేవా పర్వాలు శుక్రవారం శాస్త్రోక్తంగా కొనసాగాయి. సుప్రభాతంతో స్వయంభులను మేల్కొలిపిన అర్చకులు నిత్య విధి కైకర్యాలు నిర్వహించారు అదేవిధంగా ప్రధానాలయంలోని సువర్ణమైన ప్రతిష్ట అలంకార కవచమూర్తులను 108 సువర్ణ పుష్పాలతో అర్పించారు. మూలవరులను అభిషేకించి తులసీ దళాలు కుంకుమలతో సహస్రనామార్చనలు జరిపారు. అంతర్ప్రాకార మంటపంలో హోమా, నిత్య కల్యాణోత్సవాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. కొండపైన అనుబంధ ఆలయమైన రామలింగేశ్వరుడికి ముఖ మంటపం లోని స్పటిక లింగానికి నిత్య పూజా కైంకర్యాలు నిర్వహించారు. సాయంత్రం ప్రధానాలయంలో కొలువుదీరిన ఆండాళ్ అమ్మవారికి అష్టభుజి అంతర్ప్రాకార మంటపంలో అద్దాల మంటపంలో ఆండాళ్ అమ్మవారికి ఉంజన్ సేవోత్సవం నిర్వహించారు. సాయంత్రం వెండి జోడు స్వామివారి తిరువీధులలో తిప్పగా భక్తులు స్వామివారిని దర్శించుకుని పునీతులయ్యారు..........

**స్వామి వారి హుండి ఆదాయం ఒక కోటి 23.లక్షలు..........**

శ్రీ యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామి వారి 15 రోజుల హుండీ ఆదాయం రూ:-1,23,89,437 ఒక కోటి ఇరవై మూడు లక్షల ఎనభై తొమ్మిది వేల నాలుగు వందల ముప్పై ఏడు రూపాయలు రాగా మిశ్రమ బంగారము 0-063-000 అరవై మూడు గ్రాములు మిశ్రమవెండి 01-970-000 ఒక కేజీ తొమ్మిది వందల డెబ్బై గ్రాములు వచ్చాయని తెలిపారు. విదేశీ రూపాయలు అమెరికా - 1,566డాలర్లు, యూఏఈ - 20దిరామ్స్, ఆస్ట్రేలియా -50 డాలర్స్, కెనడా -100 డాలర్స్, క్వార్టర్ -2 రియాల్స్, నేపాల్ -5 రూపాయలు న్యూజిలాండ్ -5 డాలర్స్ వచ్చాయని ఆలయ అధికారులు తెలిపారు.

# భట్టుగూడెంలో సీతారామచంద్ర స్వామి రథోత్సవాన్ని లాగిన గూడూరు

**బీబీ నగర్, మార్చి 31(మనం న్యూస్) :** శ్రీరామ నవమి సందర్భంగా మండలంలోని భట్టుగూడెం గ్రామంలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారి రథోత్సవ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు గూడూరు నారాయణరెడ్డి పాల్గొని రథాన్ని లాగారు. అనంతరం మండలంలోని రుద్రవెల్లి గ్రామంలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారి రథోత్సవంలో పాల్గొని, ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భట్టుగూడెం సర్పంచ్ మాధవి పురుషోత్తం రెడ్డి, ఎంపీటీసీ బాలచందర్, ఉపసర్పంచ్ నారాయణ, ఆలయ కమిటీ చైర్మన్ పల్ల రాంరెడ్డి, రుద్రవెల్లి సర్పంచ్ మన్నె రాజేందర్, నవీన్ రెడ్డి, నివాస్ రెడ్డి, ఆంజనేయులు,రాములు, నర్సింహ, జంగయ్య, రాజు, శ్రీదర్, కాటం మైసయ్య, గోపాల్, బాలస్వామి, లింగస్వామి, లింగారెడ్డి, రామకృష్ణ, అశోక్ రెడ్డి తదతరులు పాల్గొన్నారు.

# పేదల కళ్లల్లో ఆనందం నింపడం కోసమే కంటి వెలుగు

**బీబీనగర్, మార్చి 31, (మనం న్యూస్) :** పేదల కళ్ళల్లో ఆనందం నింపడం కోసమే కంటి వెలుగు కార్యక్రమం అని ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం శుక్రవారం గూడూరు గ్రామంలో ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు ముందు చూపుతో రాష్ట్రంలో ప్రజలందరికీ కంటి వెలుగు కార్యక్రమాన్ని మొదటి విడత ప్రారంభించి అనేకమందికి కంటి అద్దాలను అందించారని, తిరిగి రెండో విడత కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా చేపట్టారన్నారు. ప్రజలు ఎవరూ కంటి సమస్యలతో బాధపడవద్దనే లక్ష్యంతో కంటి పరీక్షలను నిర్వహించి అద్దాలతో పాటు మందులు ఉచితంగా పంపిణీ చేస్తున్నారని, అవసరమైన వారికి కంటి ఆపరేషన్లను సైతం చేయించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో వైద్యాధికారి ఇందిరా, ఎంపీటీసీ తొరుపునూరి స్వప్న రాజశేఖర్ గౌడ్, గ్రామ సర్పంచ్ గడ్డం బాల్ రెడ్డి , ఉప సర్పంచ్, వార్డ్ సభ్యులు, వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు, గ్రామ పెద్దలు, పాల్గొన్నారు.



# తేనెటీగల దాడిలో ఒకరి మృతి

**కొత్తగూడ, మార్చి 31 (మనం న్యూస్) :** మండలంలోని యదుళ్లపల్లి గ్రామంలో శుక్రవారం రోజు పొలం పనులు చేసుకుంటుండగా సమీపంలోని చెట్టుపై ఉన్న తేనెటీగలు అక్కడే పనిచేస్తున్న ఇద్దరు అన్నదమ్ములపై దాడి చేయడంతో తేనెటీగల దాడి నుండి తప్పించుకోవడానికి సమీపంలోని వ్యవసాయ బావిలో దూకారు. ఈత వచ్చిన తమ్ముడు జనార్ధన్ ప్రాణాలతో బయటపడగా ఈత రాకపోవడంతో కోన్ రెడ్డి సంజీవ (45)అనే రైతు బావిలో మునిగి చనిపోయాడు. దీంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. సంజీవ మరణ వార్త తెలుసుకున్న కుటుంబ సభ్యులు వ్యవసాయ బావి వద్దకు చేరి మృతదేహం వద్ద కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.

# ఆత్మీయ సమ్మేళనానికి కుటుంబ సమేతంగా హాజరు కావాలి

- సంక్షేమ పథకాల లబ్ధిదారులే ప్రచార సాధకులు అవ్వాలి
- సత్తుపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా 18 ఆత్మీయ సమ్మేళనాలు ఏర్పాటు చేస్తాం
- ఆత్మీయ సమ్మేళనాలకి కుటుంబ సమేతంగా హాజరవ్వాలి
- 2న ఇద్దరు రాజ్యసభ సభ్యులు, ఎంపీ నామ, జిల్లా అధ్యక్షులు తాతా మధు హాజరవుతారు
- సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య



**సత్తుపల్లి, మార్చి 31 (మనం న్యూస్) :** సత్తుపల్లి మండలంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు టిఆర్ఎస్ పార్టీ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేసేందుకు ఏర్పాటుచేసిన ఆత్మీయ సమ్మేళనాలో భాగంగా సత్తుపల్లి శాసనసభ్యులు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆత్మీయ సమ్మేళన ఆహ్వానం పత్రికతో పాటు, రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ సందేశ కరపత్రాన్ని ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య చేతుల మీదుగా మండల పరిధిలోని బేత్తుపల్లి గ్రామంలో ఆహ్వాన పత్రికలు పంచుతూ ఆత్మీయ సమ్మేళనానికి ఆహ్వానం పలికారు, ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పలు సంక్షేమ కార్యక్రమాలు లబ్ధిదారులు ను గుర్తించి వారి అభిప్రాయ సేకరణతో పాటు గ్రామాలలో ప్రజలకు నెలకొన్న సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించే దిశగా కృషి చేస్తామని, ఈ సందర్భంగా ఆయన తెలిపారు, ఈ సమ్మేళనానికి రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, బండి పార్థసారథి రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తాత మధు, ఖమ్మం జిల్లా ఎంపీ నామ నాగేశ్వరరావు, జిల్లా చైర్మెన్ లు,ముఖ్య నాయకులు పాటు పలువురు హాజరవుతారని, ఏప్రిల్ 3 తేదిన వేంసూర్ మండలం బీరపల్లి అంకమ్మ దేవాలయం సమీపంలో మరో ఆత్మీయ సమ్మేళనానికి వ్యవసాయ శాఖ మంత్రివర్యులు నిరంజన్ రెడ్డి హాజరవుతారని, ఈ సమ్మేళనానికి కార్యకర్తలే తోపాటు మహిళలు పెద్ద సంఖ్యలో హాజరావ్వాలని ఆయన కోరారు, ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు యాగంటి శ్రీనివాసరావు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసు, ఎంపీపీ హైమావతి శంకర్రావు, జడ్పిటిసి సభ్యులు కూసంపూడి రామారావు, శ్రీ లపురెడ్డి హరికృష్ణ రెడ్డి, బేతుపల్లి సర్పంచ్, పాకలపాటి శ్రీనివాసరావు, ఎంపీటీసీల మండల అధ్యక్షులు తుంబూరు కృష్ణారెడ్డి, సొసైటీ చైర్మన్ మందపాటి వెంకటరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, గోగులముడి బాలాజీ రెడ్డి, కొండపల్లి రమేష్ రెడ్డి, పెనుబల్లి మండల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కరానికై కృషి చేస్తా

**– కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు**



**పాల్వంచ టౌన్, మార్చి 31 (మనం న్యూస్) :**
ప్రభుత్వ ఉద్యోగులుగా పదవివిరమణ పొందిన విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికై ఎల్లప్పుడూ కృషి చేస్తానని కొత్తగూడెం నియోజకవర్గం శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు అన్నారు. జాతీయ పెన్షనర్స్ డే సందర్భంగా శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగుల సంఘం పాల్వంచ శాఖ ఆధ్వర్యంలో పెన్షనర్స్ భవనం వద్ద సమావేశం ఏర్పాటు చేశారు.కార్యక్రమానికిలో ముందుగా ముఖ్యఅతిథి గా విచ్చేసిన వనమాచే జ్యోతి ప్రజ్వలన నిర్వహించారు.విశ్రాంత ఉద్యోగుల సంఘం పాల్వంచ నాయకులు చింతోజు బ్రహ్మారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో వనమా మాట్లాడుతూ గతంలో విశ్రాంత ఉద్యోగుల అభ్యర్థన మేరకు కార్యాలయ భవనానికి స్థలం కేటాయించానన్నారు.ఎలాంటి సమస్యలు ఉన్న తన వద్దకు వస్తే పరిష్కారానికై కృషి చేస్తానన్నారుఈ సందర్భంగా విశ్రాంత ఉద్యోగులు వనమాను పూలమాల, శాలువాలతో సన్మానించారు.

**రిటైర్డ్ పశు వైద్యుడిని సన్మానించిన వనమా :**
సమావేశంలో పశువైద్యాధికారిగా పనిచేసి, పదవి విరమణ పొంది,విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికై కృషి చేస్తున్న డాక్టర్ కె.రాఘవేంద్రరావును ఈ సందర్భంగా వనమా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు,విశ్రాంత ఉద్యోగుల జిల్లా అధ్యక్షులు, ఎన్ఎస్ అజరయ్యా,సెక్రటరీ ఆర్.వెంకటేశ్వరరావు,చింతోజు బ్రహ్మారావు, పెద్దమ్మ తల్లి దేవస్థానం చైర్మన్ మహిపతి రామలింగం,డైరెక్టర్ ఎస్వీ ఆర్కే ఆచార్యులు,మండల బిఆర్ఎస్ అధ్యక్షులు మల్లెల శ్రీరామ్మూర్తి,కాల్వ ప్రకాశరావు, విశ్రాంతి ఉద్యోగుల సంఘం కార్యవర్గ సభ్యులు,నాయకులు పాల్గొన్నారు.

# రొంపేడు గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కూలీల సమస్యలు పరిష్కరించాలి

**– ఐ.ఎఫ్.టి.యు, ఏఐకేఎంఎస్. డిమాండ్**

**ఇల్లందు, మార్చి 31 (మనం న్యూస్) :**
ఇల్లందు మండలం రొంపేడు గ్రామపంచాయతీ లో శుక్రవారం ఏర్పాటుచేసిన ఉపాధి హామీ కూలీల ప్రత్యేక సమావేశంలో భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐ ఎఫ్ టి యు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి కుక్కు సారంగపాణి. అఖిల భారత రైతు కూలి సంఘం ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు స్వర్ణ పాక నాగేశ్వరరావు. పాల్గొని మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని. గత నెల రోజులుగా ఉపాధిహామీ పనులు చేస్తున్నప్పటికీ నేటి వరకు ఒకరోజుకు కూడా కూలి డబ్బులు చెల్లించలేదని విమర్శించారు.గత సంవత్సరం ఊరు చెరువులో పనిచేసిన వారిలో డబ్బులు సగం మందికి రాలేదని, అజ్మీర బావ్ సింగ్ కుంటలో గత సంవత్సరం పని చేసిన వారికి రెండు వారాల డబ్బులు చెల్లింపులు జరగలేదని, బాలకుంటలో పని చేసిన కూలీలకు వారం రోజుల డబ్బులు రాలేదని, గత మూడు సంవత్సరాల క్రితం చెక్ పోస్టు నుండి మిట్టపల్లి వరకు రోడ్డు ఇరువైపులా చేసిన పనులకు డబ్బులు నేటి వరకు చెల్లింపులు జరగకపోవడంతో కూలీలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే పెండింగ్లో ఉన్న ఉపాధి వేతనాలను చెల్లించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.వారం రోజులకు ఓసారి కూలి డబ్బులు చెల్లించాలని, పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు కల్పించాలని,365 రోజులు పని కల్పించాలని, కొలతలతో సంబంధం లేకుండా రోజుకు 750 రూపాయలు కూలి చెల్లించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సమస్యల పరిష్కారంకై ఐఎఫ్టియు, ఏఐకేఎంఎస్ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో మండల,జిల్లా స్థాయిలో నిర్వహించే పోరాట కార్యక్రమాల్లో కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు తొగర సామెల్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సర్పంచ్ అజ్మీర శంకర్, ఉప సర్పంచ్ పాదం మల్లేశ్వరి,వార్డు మెంబర్ పోశం వసంత నాయకులు మంద రమేష్, పులియాల అప్పయ్య, వాంకుడోత్ లాల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.




# మంత్రి సత్యవతి రాథోడ్‌ని కలిసిన ఐటీడీఏ పీవో



**భద్రాచలం, మార్చి 31 (మనం న్యూస్) :**
శుక్రవారం నాడు భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి పుష్కర పట్టాభిషేకం మహోత్సవానికి తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మాత్యులు సత్యవతి రాథోడ్ భద్రాచలం విచ్చేసిన సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి గౌతమ్ పోట్రూ, సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఐటిడిఏ హౌసింగ్ గెస్ట్ హౌస్ లో ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఐటీడీఏ కార్యాలయానికి సంబంధించిన గిరిజనులకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి, ఆశ్రమ పాఠశాల గురుకులాల్లో ఈనెల మూడో తేదీ నుండి ప్రారంభమవుతున్న పదవ తరగతి పరీక్షలకు విద్యార్థినీ,విద్యార్థులకు కల్పించిన రవాణా సౌకర్యం ,వసతి సౌకర్యాలను గురించి మంత్రివర్యులు అడిగి తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఐసిడిఎస్ సంక్షేమ అధికారి వారి సిబ్బంది అలాగే చైల్ వెల్ఫేర్ శాఖ తమ యొక్క సమస్యలను మంత్రి దృష్టికి తీసుకొని వెళ్లగా తప్పకుండా మీ యొక్క సమస్యలు పరిష్కరిస్తానని వారికి హామీ ఇచ్చారు. అనంతరం సిబ్బంది అందరూ మంత్రివర్యులకు పుష్పగుచ్ఛం అందించి సన్మానించారు.

# ఉచిత కుట్టు మిషన్ శిక్షణా కేంద్రాన్ని ప్రారంభించిన డా.కోట రాంబాబు



**మధిర,మార్చి 31 (మనం న్యూస్):**
మధిర మండలం మర్లపాడు గ్రామంలో రే'అఖ మినిస్ట్రీస్ వారి ఉచిత కుట్టు మిషన్ శిక్షణా కేంద్రం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ప్రముఖ వైద్యులు జిల్లా నాయకులు డా.కోట రాంబాబు హాజరై శిక్షణా కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డా.కోట రాంబాబు మాట్లాడుతూ గ్రామాల్లో మహిళలకు ఉపయోగపడే విధంగా వారి ఆర్థిక చేయూత కు తోడ్పాటు అందించే విధంగా ఇలాంటి శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయం అని అన్నారు. మూడు నెలలు పాటు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్న పాస్టర్ టైటస్ ను వారి సతీమణి ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మర్లపాడు గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి , సైదల్లీపురం గ్రామ సర్పంచ్ చిట్టిబాబు , కాంగ్రెస్ పార్టీ మధిర మండల అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ , కటికల సీతారామి రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం డిగ్రీ కళాశాలకు బి ప్లస్ ప్లస్ గ్రేడ్




**భద్రాచలం, మార్చి 31 (మనం న్యూస్) :**
భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల బి ప్లస్ ప్లస్ (బి++) గ్రేడును సమిష్టి కృషితో సొంతం చేసుకుంది. గతంలో ఉన్న గ్రేడ్ కంటే రెండు గ్రేడ్లు ఎక్కువ సొంతం చేసుకుని ఏజెన్సీ ఏరియాలోని అతిపెద్ద కళాశాలగా బి++ గ్రేడ్ పొందడం ఎంతో సంతోషాన్ని కలిగించింది. శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ప్రధానాచార్యులు డి భద్రయ్య , ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ వి కామేశ్వర రావు గారు, వైస్ ప్రిన్సిపాల్ నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సంబరాలలో కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది ,విద్యార్థులు పాలుపంచుకున్నారూ. ఈ గ్రేడ్ సాధించుటలో కళాశాల విద్యాశాఖ కమిషనర్ నవీన్ మెటల్ ,జాయింట్ డైరెక్టర్లు బి రాజేంద్ర సింగ్ , జి యాదగిరి ,అకాడమిక్ గైడెన్స్ అధికారి డి తిరువెంగళ చారి ఎంతో ప్రోత్సహించారని కళాశాల ప్రధానాచార్యులు డి భద్రయ్య ధన్యవాదాలు తెలియజేశారు. ఈ గ్రేడ్ సాధించుటకు కళాశాల అభివృద్ధి కమిటీ, పూర్వ విద్యార్థుల సంఘం, కళాశాలలో పనిచేసిన పూర్వ ప్రిన్సిపాల్ లు , అధ్యాపకులు పుర ప్రముఖులు మరియు ఐటిసి సారపాక యాజమాన్యం వారి ఆర్థిక తోడ్పాటు ఎంతగానో కృషి చేసిందని వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# దేశంలో పెరిగిన నిరుద్యోగం

- పెద్ద ఎత్తున ఖాళీలు
- భర్తీ చేయని కేంద్ర ప్రభుత్వం
- నిరుద్యోగుల జీవితాలతో కేంద్రం చలగాటం
- సత్వరమే అన్ని పోస్టులను భర్తీ చేయాలి
- బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు నామ నాగేశ్వరరావు డిమాండ్

**ఖమ్మం, మార్చి 31 (మనం బ్యూరో) :** నిరుద్యోగ నిర్మూళనలో కేంద్ర ప్రభుత్వం చెపుతున్న దానికి చేస్తున్న దానికి అసలే పొంతనేలేదని, దేశంలో భారీ ఎత్తున ఉద్యోగ ఖాళీలు పేరుకుపోయి నిరుద్యోగం పెరిగి యువత ఉద్యోగ అవకాశాలు లేక తీవ్ర భయాందోళను చెందుతున్నారని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు నామ నాగేశ్వరరావు కేంద్రంపై విరుచుకుపడ్డారు. దేశంలోని వివిధ శాఖల్లో భారీగా పేరుకుపోయిన ఖాళీలే ఇందుకు ప్రత్యక్ష నిదర్శనమని చెప్పారు. ఇందుకు సంబంధించి లోక్ సభలో తాను అడిగిన లిఖితపూర్వక ప్రశ్నకు ప్రధానమంత్రి కార్యాలయం ఈ మేరకు సమాధానం ఇచ్చిందని నామ తెలిపారు. గత ఐదేళ్లలో దేశ వ్యాప్తంగా ప్రభుత్వ రంగ సంస్థలు, కార్పొరేషన్లు, ఇతర ప్రభుత్వ ఏజెన్సీలు సహా వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న మొత్తం పోస్టుల వివరాలను సంవత్సరాల వారీగా తెలియజేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని లిఖితపూర్వకంగా కోరానని తెలిపారు.ఖాళీల భర్తీకి ప్రభుత్వం తీసుకున్న చర్యలు వివరించాలన్నారు. రిక్రూట్మెంట్ ను ఎప్పటిలోగా పూర్తి చేస్తారో కూడా తెలియజేయాలని కోరారు. గత ఐదేళ్లలో శాశ్వత పోస్టుల సంఖ్యను తగ్గించింది నిజమేనా అని కేంద్రాన్ని ప్రశ్నించారు. శాశ్వత పోస్టుల ఖాళీలను తగ్గించడానికి గల కారణాలను వివరించాలని కోరారు. ఒక వైపు ఇంత పెద్ద ఎత్తున ఉ ద్యోగాలు ఖాళీలు ఉన్నా భర్తీ చేయకుండా ఎందుకు నిరుద్యోగుల జీవితాలతో చలగాటమాడుతున్నారని నామ ధ్వజమెత్తారు. దేశ వ్యాప్తంగా వివిధ శాఖల్లో 979327 పోస్టులు ఖాళీగా ఉన్నట్లు కేంద్రం సమాచారం ఇచ్చిందని, కానీ ఇంతకు మించే ఖాళీలు ఉన్నాయని అన్నారు. ఖాళీగా ఉన్న అన్ని రకాల పోస్టులను సత్వరమే



భర్తీ చేయాలని నామ నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. డిఫెన్స్ సివిల్ విభాగంలో ఏకంగా 2,64,706 పోస్టులు ఖాళీగా ఉండడం దారుణమన్నారు. హెూం ఎఫైర్స్ లో 143536 పోస్టులు, ఆడిట్ 25, 934, పోస్టల్ 90050, మైన్స్ 7063,రైల్వేలో 2,93,943 పోస్టులు ఖాళీగా ఉండగా, రెవిన్యూ లో 80243 పోస్టులు, అటామిక్ ఎనర్జీ 9,460, కల్చరర్ 3,788,వాటర్ రిసోర్స్కు సంబంధించి 6,860 పోస్టులు ఖాళీగా ఉన్నాయని అన్నారు. ఈ గణాంకాలన్నీ కేంద్ర ప్రభుత్వం అందించినవేనని నామ నాగేశ్వరరావు తెలిపారు. ప్రధానమంత్రి కార్యాలయంలో సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు, పెన్షన్లు శాఖా మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ సమాధానం ఇస్తూ ప్రభుత్వ శాఖల్లో ఖాళీలు ఏర్పడడం, తమ అవసరాలకు అనుగుణంగా వాటిని భర్తీ చేసుకోవడం నిరంతర ప్రక్రియ అన్నారు.

# మతసామరస్యానికి ప్రతీక సత్యనారాయణపురం నాగుల్ మీరా దర్గా

- ఆ రామయ్య ఆశీస్సులతో ఇల్లందు నియోజకవర్గం ఎల్లప్పుడూ సుభిక్షంగా ఉండాలి
- సీతారామచంద్ర స్వామి వారి పట్టాభిషేక కార్యక్రమంలో - ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్

**ఇల్లందు, మార్చి 31 (మనం న్యూస్) :** ఇల్లందు సత్యనారాయణపురం పరిసర ప్రాంతాలలోని నాగుల్ మీరా దర్గాలో శుక్రవారం సీతారామచంద్ర స్వామి పట్టాభిషేకం మహోత్సవ కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు నాగుల్ మీరా దర్గా నిర్వాహకులు ముస్లిం పద్ధతిలో నిర్వహించే నాగుల్ మీరా దర్గాలో హిందూ పద్ధతిలో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రతి ఏటా ఎంతో వైభవంగా కన్నుల పండుగ జరుపుకునే శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడాసత్యనారాయణ పురం దర్గా షరీఫ్ నందు దర్గా ఆస్థాన కమిటీ మాలికులు ఘనంగా నిర్వహించారు. శ్రీ సీతారామచంద్ర స్వామి వివాహ మహోత్సవం అనంతరం మర్నాడు జరిగే శ్రీరామ పట్టాభిషేక కార్యక్రమానికి ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యురాలు బానోత్ హరిప్రియ నాయక్ ముఖ్యఅతిథిగా హాజరై శ్రీరామ పట్టే అభిషేకాన్ని కనులారా తిలకించారు. వీరితోపాటు టిఆర్ఎస్ పార్టీ వివిధ స్థాయి శ్రేణులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యురాలు భానోత్ హరిప్రియ నాయక్ మాట్లాడుతూ..మతసామరస్యాన్ని ప్రత్యేకంగానిలిచేసత్యనారాయణపురం ఉర్సు దర్గా షరీఫ్ నందు శ్రీ





సీతారామచంద్ర స్వామి వారి ఆలయాన్ని నెలకొల్పటం తో పాటు ప్రతి ఏటా శ్రీ రామనవమి సందర్భంగా శ్రీ రాముల వారి కళ్యాణ మహోత్సవం జరిపించడం అనేది గొప్ప విషయం అని కోని ఆడారు. మతసామరస్యాన్ని చాటుతూ కళ్యాణ మహోత్సవం తర్వాత భద్రాద్రిని తలపించేలా శ్రీరామ పట్టాభిషేకం నిర్వహించడం అనేది గొప్ప విషయం ప్రశంసించారు. భారతదేశ సర్వమత సమ్మేళనం అని ఎంతో గొప్పగా చెప్పుకునే మనం ఇల్లందు నియోజకవర్గంలోని ఇల్లందు పట్టణం నందు గల సత్యనారాయణపురం దర్గా షరీఫ్ నందు ప్రత్యక్షంగా చూస్తున్నామని అందుకు ఇల్లందు పట్టణ ప్రజలు ఎంతో అదృష్టవంతులని ఎమ్మెల్యే హరి ప్రియ నాయక్ అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్, ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు, జిల్లా రైతుబంధు సభ్యులు పులిగండ్ల మాధవరావు, ఇల్లందు పట్టణ ప్రధాన కార్యదర్శి పరుచూరి వెంకటేశ్వరరావు, ఒకటో వార్డు కౌన్సిలర్ వర రవి, నాయకులు ఎలమందల వాసు, ఇల్లందు పట్టణ యూత్ ప్రధాన కార్యదర్శి సోషల్ మీడియా ఇన్చార్జి గిన్నారపు రాజేష, యువజన నాయకులు సుమన్, రాకేష్, అభి, పాల్గొన్నారు

# అకాల వర్షాల వలన దెబ్బతిన్న మొక్కజొన్న పంటల సర్వేను పరిశీలించిన ప్రత్యేక అధికారి, జిల్లా పరిషత్ సీఈవో వి. అప్పారావు

**బోనకల్, మార్చి 31 (మనం న్యూస్) :** మండలంలోని గోవిందాపురం ఏ గ్రామాలలోని అకాల వర్షాల వలన దెబ్బతిన్న మొక్కజొన్న పంటలను శుక్రవారం ఏఈఓ మరియు గ్రామ సర్పంచ్ భాగం నాగేశ్వరరావు రైతుబంధు కోఆర్డినేటర్ భాగం మధుసూదన్ రావు తో కలిసి గ్రామంలో అకాల వర్షాలకు దెబ్బతిన్న మొక్కజొన్న పంటలను సర్వే నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా సర్పంచ్ భాగం మాట్లాడుతూ వెంటనే రైతుల ఖాతాలో డబ్బులు పడేలా అధికారులు చొరవ తీసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో వడ్డెబోయిన చుక్కయ్య బాగం పాపారావు షేక్ పకీర్ సాహెబ్ వడ్డేబోయిన వెంకటేశ్వరరావు బడుగు హనుమంతరావు మొదలగు వారు రైతులు



తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బీజేపీ ప్రభుత్వ కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దాం : సీఐటీయూ



**సత్తుపల్లి టౌన్, మార్చి 31 (మనం న్యూస్):** స్థానిక సత్తుపల్లి పట్టణ పరిధిలో కార్మికుల అడ్డాల్లో చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలంటూ సిఐటియు సత్తుపల్లి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం చేయడం, చలో ఢిల్లీ పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కళ్యాణం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గత ఎనిమిది ఏళ్లుగా దేశంలో అమలు చేస్తున్న కార్పొరేటు మతోన్మాద అనుకూల విధానాలను తక్షణమే విరమించుకోవాలని అన్నారు. ఏప్రిల్ 5వ తేదీ చలో పార్లమెంట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు, బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక హక్కులు కార్మిక చట్టాలను స్వతంత్రం నాటినుండి పోరాడి సంపాదించుకున్న 42 కార్మిక చట్టాలను నాలుగు కోడలుగా మార్చిందని దీనివల్ల కార్మిక వర్గానికి తీవ్ర నష్టదాగి పోయిన చర్యని తక్షణమే కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్స్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు, కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అనేక రాయితీలు ఇస్తూ కార్మిక వర్గానికి ఉపయోగపడే అనేక కార్మిక చట్టాలను సవరణల పేరుతో కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా చేస్తుందన్నారు, అదేవిధంగా రోజురోజుకు పెరుగుతున్న ధరలను అదుపు చేయడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు కనీస వేతనం 26,000 ఇవ్వాలని అందరికీ ఉద్యోగ భద్రత ఈఎస్ఐపీఎఫ్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో , సిఐటియు జిల్లాఅధ్యక్షులు తుమ్మ విష్ణువర్ధన్, సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు చలమాల విట్టల్ రావు సత్తుపల్లి పట్టణ కార్యదర్శి కొలికపోగు సర్వేశ్వరావు, కాలం రామకృష్ణ, రవి ,రాజేష్, వలి , సైదా వెంకటేశ్వరావు, బాబు, బడే ,చంద్రం గోల్ స్పాటు యూనియన్ నాయకులు, బి కే ప్రసాద్, గాదె ప్రసాద్, రాజేష్, మట్టపర్తి సత్యనారాయణ, రవి, జలీల్, చారి,తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో శారీరక మానసిక ఉల్లాసం

- ఇల్లందు ఏరియా జీఎం యం.షాలేము రాజు



**ఇల్లందు, మార్చి 31 (మనం న్యూస్) :** ఇల్లందు సింగరేణి యాజమాన్యం ప్రెస్ క్లబ్ సభ్యులతో ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ ఏర్పాటు చేశారు సందర్భంగా జిఎం తెలిపిన వివరాల ప్రకారం ఎప్పుడూ ఏదో ఒక వార్త రాస్తూ బిజీగా ఉండే విలేకరులకు ఇదే తరుణంలో సింగరేణి యాజమాన్య అధికారులు తమ విధుల నిర్వహణలో బిజీ బిజీ జీవితాన్ని గడుపుతుంటారు. ఇరువురి శారీరక మానసిక ఉల్లాసానికి ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమం. ఫ్రెండ్లీ క్రికెట్. మ్యాచ్ క్రీడలు మానసిక ఉల్లాసానికి,శారీరక దారుణ్యానికి ఎంతగానో తోడ్పడతాయని సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ యం.షాలేము రాజు తెలిపారు.శుక్రవారం సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా వర్క్ పీపుల్ స్పోరట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సింగరేణి అధికారులు,ఇల్లందు జర్నలిస్టులకు మధ్య ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ నిర్వహించారు. క్రీడలలో గెలుపోటములు సహజమని, గెలిచినవారు గర్వపడకుండా ఓడిన వారు నిరుత్సాహ పడవద్దని సూచించారు. జర్నలిస్టులతో క్రికెట్ మ్యాచ్ ఏర్పాటు చేయడం సంతోషకరమని స్పష్టం చేశారు. ఇదేవిధంగా ప్రతి ఏడాది ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ నిర్వహించుకోవడంజరుగుతుందనితెలిపారు. ప్రతి సంవత్సరం లోనే ఈ సంవత్సరం శుక్రవారం నిర్వహించుకోవడం జరిగిందని తెలిపారు అనంతరం ఏరియా జియం క్రీడాకారులను పరిచయం చేసుకొని టాస్ వేయగా సింగరేణి అధికారులు జట్టు టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకున్నారు.ప్రెస్ జట్టు నిర్ణీత 12 ఓవర్లలో మూడు వికెట్ల నష్టానికి 92 పరుగులు చేశారు.ప్రెస్ జట్టులో బండారి శేఖర్ 6 ఫోర్లతో 38 పరుగులు చేయగా,సింగరేణి అధికారుల జట్టులో సీనియర్ పర్సనల్ ఆఫీసర్ కె.సాయి స్వరూప్ 8 ఫోర్లతో 46 పరుగులు చేయగా 11.2 ఓవర్లలో సింగరేణి అధికారుల జట్టు గెలిపించారు.అనంతరం రన్నర్ జట్టు,విన్నర్ జట్టుకు ఏరియా జియం యం.షాలేము రాజు బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఓటూ జియం మల్లారపు మల్లయ్య,డివైజియం (పర్సనల్) జీవి మోహన్ రావు,డిజియం (ఫైనాన్స్) వెంకట రామచంద్ర, సీనియర్ పర్సనల్ ఆఫీసర్లు జి.శ్రీహరి, కె.సాయి స్వరూప్, గుర్తింపు సంఘ ఉపాధ్యక్షులు ఎస్.రంగనాథ్,ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుర్రం రాజేష్,ఎస్.శ్రావణ్ రెడ్డి,పలువురు సింగరేణి అధికారులు,ఉద్యోగులు, పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలి

## – జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్



**ఖమ్మం, మార్చి 31 (మనం బ్యూరో) :** ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శుక్రవారం ఐడిఓసి లోని సమావేశ మందిరంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు. సమావేశంలో అట్రాసిటీ కేసుల పురోగతి పై ఖమ్మం టౌన్, ఖమ్మం రూరల్, వైరా, కల్లూరు సబ్ డివిజన్ ల వారీగా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అంటరానితనం, మూఢ నమ్మకాలు, అట్రాసిటీలపై చర్చకు కమిటీ సమావేశం ఒక మంచి వేదిక అని అన్నారు. వచ్చే నెలలో బాబు జగ్జీవన్ రామ్, డా. బాబా సాహెబ్ అంబేద్కర్ ల జయంతి, డా. బాబా సాహెబ్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహ ఆవిష్కరణలు ఉన్నాయన్నారు. కేసుల దర్యాప్తును వేగవంతంగా పూర్తి చేసి నిర్ణీత గడువులోపు చార్జ్ షీట్ దాఖలు చేయాలన్నారు. బాధితులకు సత్వర న్యాయం జరిగేందుకు వీలుగా పకడ్బందీగా దర్యాప్తు జరిపి పూర్తి ఆధారాలను సేకరించి సకాలంలో చార్జ్ షీట్ ఫైల్ చేయాలన్నారు. పోలీస్, రెవెన్యూ తదితర శాఖల అధికారులు సమన్వయంతో ముందుకెళ్లాలని ఆయన తెలిపారు. సామాజిక బహిష్కరణలు విధిస్తూ, చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే వారిపై కేసులు నమోదు చేసి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. బాధితులకు ప్రభుత్వం తరపున అందించాల్సిన ఆర్థిక సహాయాన్ని సకాలంలో అందేవిధంగా చూడాలన్నారు. పెండింగ్ ట్రయల్ కేసుల పరిష్కారం పై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని సూచించారు. విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నట్లు, తద్వారా సమస్యలు జిల్లా యంత్రాంగం దృష్టికి వచ్చి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. . ప్రతి నెల తప్పనిసరిగా గ్రామాల్లో సివిల్ రైట్స్ డే నిర్వహించేలా చూడాలని, ఇట్టి కార్యక్రమానికి తహసీల్దార్, ఎస్హెచ్ఓలు హాజరవ్వాలని ఆయన అన్నారు. 2016 నుండి ఇప్పటి వరకు 618 మంది బాధితులకు రూ. 8,77,10,000 ల పరిహారం మంజూరు చేసినట్లు, ఇందులో 175 మంది ఎస్టీ, 443 మంది ఎస్సీ బాధితులు ఉన్నట్లు ఆయన అన్నారు. పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్. వారియర్ మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులకు సంబంధించిన ఘటనలు చోటుచేసుకున్నప్పుడు పోలీస్ శాఖ తరపున బాధితులకు తప్పనిసరిగా పూర్తి న్యాయం జరిపించేందుకు కృషి చేస్తున్నామన్నారు. జిల్లాలో ఖమ్మం టౌన్ సబ్ డివిజన్ పరిధిలో 7, ఖమ్మం రూరల్ పరిధిలో 5, వైరా పరిధిలో 5, కల్లూరు సబ్ డివిజన్ పరిధిలో 6, మొత్తంగా 23 కేసులు విచారణలో ఉన్నాయన్నారు. ఇందులో 4 కేసులు సాక్ష్యాల సేకరణలో, 4 కేసులు కుల ధ్రువీకరణ, భూ పత్రాలు, వైద్య ధ్రువీకరణల సేకరణలో, 1 కేసులో ముద్దాయిని అరెస్ట్ చేసినట్లు, 5 కేసులు పీఆర్ సి కొరకు పెండింగులో ఉన్నట్లు, 3 కేసుల్లో చార్జీషీట్ దాఖలు చేసినట్లు, 2 కేసులు ఉన్నత స్థాయి అధికారులకు రెఫర్ చేసినట్లు తెలిపారు. కేసులను త్వరితగతిన పరిష్కరించి బాధితులకు న్యాయం చేస్తామన్నారు. కమిటీ అనధికార సభ్యులు మాట్లాడుతూ, దళిత బంధు యూనిట్లను త్వరితగతిన గ్రౌండింగ్ కు అహర్నిశలు కృషి చేసిన కలెక్టర్ కు ధన్యవాదాలు తెలిపారు. దళిత వాడల్లోని పాఠశాలల్లో ఉపాధ్యాయ లను భర్తీ చేయాలన్నారు. ఆత్మగౌరవ భవనాలు పట్టణంలో నిర్మించాల న్నారు. ఇనాం భూముల కేసులు త్వరితగతిన పరిష్కరించాలన్నారు. బాబు జగ్జీవన్ రాం, డా. బీఆర్. అంబేద్కర్ ల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారిణి శిరీష, అదనపు డిసిపి ఎస్.సి. బోస్, జిల్లా సాంఘిక సంక్షేమ అభివృద్ధి అధికారి కె. సత్యనారాయణ, ఆర్డీవోలు రవీంద్రనాథ్, సూర్యనారాయణ, ఏసీపీలు గణేష్, బస్వా రెడ్డి, రెహ్మాన్, రామానుజం, డీటీడబ్ల్యుఓ కృష్ణా నాయక్, అధికారులు, విజిలెన్సు అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు జి. వీరబ్రహ్మయ్య, జె. దాస్ మహారాజ్, టి. అంజయ్య, కె. రాంబాబు, ఏ. శ్రీనివాస్, ఎం. వెంకట్, పి. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉంది

## – జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్




**ఖమ్మం, మార్చి 31 (మనం బ్యూరో) :** బీజేపీ నేతృత్వంలో ఖూని చేయబడుతున్న ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ సూచించారు. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ఆదేశానుసారం టీపీసీసీ పిలుపు మేరకు శుక్రవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అఖిల భారత కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీ పై బీజేపి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.గుజరాత్ సూరత్ కోర్టులో 2021లోనే రాహుల్ గాంధీ పై విచారణ ముగిసిందని ఉద్దేశపూర్వకంగా మళ్ళీ 2022 లో పిటిషనర్ పుర్నేష్ మోడీ రాహుల్ గాంధీ ని మళ్ళీ కోర్టు కి పిలిపించాలని అప్పుడున్న జడ్జీ ను కోరడంతో ఇన్ని సార్లు ఒక వ్యక్తిని విచారణ పేరిట పిలవడం వేదింపులు కిందకు వస్తుందని అది నేరమని సదరు జడ్జీ పిటిషనర్ కి చెప్పడం జరిగిందని అన్నారు. అయితే పూర్నేష్ మోడీ హైకోర్టు కి వెళ్లి స్టే తెచ్చుకొని కొన్నాళ్లపాటు ఆగి ఎప్పుడైతే రాహుల్ గాంధీ పార్లమెంట్లో మోడీ అక్రమాలపై, అదాని ఆస్తులపై ప్రశ్నించడం మొదలు పెట్టారో మళ్ళీ కేస్ ను ప్రారంభించి వెను వెంటనే విచారణ రెండు ఏండ్లు జైలు శిక్ష విధిస్తూ తీర్పు రావడం జరిగింది తెలిపారు.ఇదంతా చూస్తుంటే దేశంలో ప్రధాన ప్రతి పక్ష పార్టీ అయిన కాంగ్రెస్ ను దెబ్బతీయాలని ఆ తర్వాత చిన్న పార్టీలను వినాశనం చేసి దేశంలో రాజ్యాంగాన్ని అంతం చేసి మోడీ అదానీల రాజ్యాంగం తీసుకురావాలని మోడీ విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు అని ఆరోపించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని, విద్వేషాలు తొలగిపోయి ప్రేమానురాగాలు పెరిగి దేశమంతా ఒకతాటిపై ఉండి దేశాభివృద్ధి జరగాలనే ఆకాంక్షతో ఏఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర నిర్వహించడం జరిగిందని అన్నారు. హిడెన్బర్గ్ అనే సంస్థ ఆదాని యొక్క ఆస్తులు ఏవిధంగా డొల్ల కంపెనీలతో కృత్రిమంగా సృష్టించ బడ్డది దానికి నరేంద్ర మోడీ ప్రభుత్వం ఏవిధంగా సహకరించింది. ఇలాంటి అనేక అంశాల మీది నివేదిక తయారు చేయడం జరిగిందని తెలిపారు. ప్రజల సొమ్ము దోపిడీ గురించి రాహుల్ గాంధీ వేసిన ప్రశ్నకు సమాధానం చెప్పలేక భయందోళనకు గురై నియంత తరహాలో అణిచివేసే ప్రయత్నం మొదలు పెట్టారని అన్నారు. ఈ రోజు మోడీ నాశనం చేస్తున్న దేశ ప్రజాస్వామ్యాన్ని నిర్మించడానికి రాహుల్ గాంధీ కుటుంబం తమ రక్తాన్ని చిందించిందని ఈ కుటుంబం భారత దేశ ప్రజల గొంతులను పెంచింది మరియు తర తరాలుగా సత్యం కోసం పోరాడిందని తెలిపారు. ప్రధానమంత్రి, కేబినేట్ మంత్రులు, మొత్తం వ్యవస్థ కలిసి ఒక వ్యక్తిని కాపాడటానికి ఇంతగా ఎందుకు ప్రయత్నిస్తున్నరనేది ప్రజలు ఆలోచించాలని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని రక్షించడానికి పార్టీలకతీతంగా ప్రజాస్వామ్యవాదులు జర్నలిస్టులు అందరూ ఒకే తాటిపై ఉండి దేశ ప్రజాస్వామ్యన్ని కాపాడుకోవాలని కోరారు.నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ మాట్లాడుతూ...రాష్ట్రంలో కేసీఆర్ దేశంలో మోడీ రాచరిక పాలన చేస్తున్నారని అన్నారు. మోడీ రాజ్యాంగ సంస్థలను తన గుప్పిట్లో పెట్టుకొని వాటికున్న స్వయం ప్రతిపత్తిని దెబ్బ తీస్తున్నారని ఆరోపించారు.పదవి ప్రజలు అన్ని గమనిస్తున్నారని నియంతృత్వాన్ని గద్దె దింపడం ఖాయమని ఆయన అన్నారు. మీడియా సోదరులు వాస్తవాలని ప్రజలకు తెలియపరచి ప్రజా స్వామ్యాన్ని కాపాడటంలో తమ వంతు ప్రయత్నం చేయాలనీ అన్నారు. అనంతరం పాలేరు పిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ...మాయ మాటలు చెప్పి 2014లో అధికారంలోకి వచ్చిన బీజేపీ అదాని అంబానీ ల ఆస్తులు పెంచే పనిలో నిమగ్నమైందని అన్నారు. దానికి అడ్డు వస్తున్నాడనే కారణంతో మా అగ్ర నేత రాహుల్ గాంధీని కక్ష పూరితంగా పార్లమెంట్లో కి రాకుండా సభ్యత్వం రద్దు చేయించారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ సృష్టించిన జాతి సంపదను మోడీ తన స్నేహితులకు ధారాదత్తం చేస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి నియంతకు తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. అనంతరం మండల పీ సీ సీ మెంబర్ల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బైరెడ్డి మనోహర్ రెడ్డి,శీలం ప్రతాప్ రెడ్డి,మాలోత్ రాందాస్ నాయక్, రాష్ట్ర జెడ్పీటీసీల సంఘ అధ్యక్షులు బెల్లం శ్రీనివాస్,జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యడ్లపల్లి సంతోష్,జిల్లా మైనారిటి అధ్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్,జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్ది వీరారెడ్డి,నగర కాంగ్రెస్ కార్పొరేటర్లు దుద్దుకూరి వెంకటేశ్వర్లు,మలీదు వెంకటేశ్వర్లు, పల్లెబోయిన భారతి చంద్రం,లకావత్ సైదులు నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భోజడ్ల సతీష్,అనుమోలు కృష్ణారావు,దగ్గుల రఘుపతి రెడ్డి, చావా వేణు,మండల కాంగ్రెస్ అధ్యక్షులు కళ్లెం వెంకటరెడ్డి,భూక్యా బాలాజీ నాయక్,గాలి దుర్గారావు,శీలం వెంకటనర్సిరెడ్డి,తలారి చంద్రప్రకాష్,స్వర్ణ నరేందర్,సూరంశెట్టి కిషోర్, బొడ్డు కృష్ణయ్య,ఖమ్మం సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఏలూరి రవి కుమార్,నగర కాంగ్రెస్ నాయకులు గద్దం వెంకటయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి ఒంగోలు జాతి ఎద్దుల బల ప్రదర్శన,

## జాతీయ స్థాయి మహిళ ప్రో కబడ్డీ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే కందాళ



**కూసుమంచి, మార్చి 31 (మనం న్యూస్) :** శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం సందర్భంగా, కూసుమంచి మండలం జీళ్ళచెర్వు గ్రామంలో, పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటూరి శేఖర్ యువసేన నిర్వహించిన, జాతీయస్థాయి ఒంగోలు జాతి ఎద్దుల బల ప్రదర్శన మరియు జాతీయస్థాయి మహిళ ప్రో కబడ్డీ పోటీలను పాలేరు శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి మరియు సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ,ఎమ్మెల్సీ తాత మధు ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ ఇంటూరు శేఖర్, జడ్పిటిసి ఇంటూరు బేబీ, ఎంపీపీ భానోత్ శ్రీనివాసరావు, కల్లూరుగూడెం సొసైటీ చైర్మన్ వాసంశెట్టి వెంకటేశ్వర్లు, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్ష కార్యదర్శులు వేముల వీరయ్య, ఆసిఫ్ పాషా, పార్టీ జిల్లా నాయకులు మల్లీ డి వెంకటేశ్వర్లు, నాలుగు మండలాల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, గ్రామ సర్పంచ్ కొండా సత్యం, ఎంపీటీసీ శ్రీను, ఇంటూరు శేఖర్ యువ సైన్యం, వివిధ జిల్లాలను నుండి వచ్చినటువంటి ఎద్దుల పోటీల రైతులు, కబడ్డీ క్రీడాకారులు, బిఆర్ఎస్ మండల నాయకులు కొక్కిరేణి సీతారాములు, సోషల్ మీడియా అధ్యక్షులు వాడిత్య బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కేసీఆర్ గ్రామపంచాయతీలకి ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి

## – పాల్వంచ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గద్దల రమేష్



పాల్వంచ టౌన్, మార్చి 31 (మనం న్యూస్) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రామ పంచాయతీలన్నిటికి 10 లక్షలు ముఖ్యమంత్రి ప్రత్యేక నిధుల నుంచి వెంటనే మంజూరు చేస్తున్నానని చెప్పిన సీఎం కేసీఆర్ నెలలు గడుస్తున్నా గ్రామ పంచాయతీలకు నిధులు మంజూరు చెయ్యకపోవటం సరి కాదన్నారు మాటలకే పరిమితమై పోతున్నాయి తప్ప ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమయ్యారని పాల్వంచ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సర్పంచ్ గద్దల రమేష్ అన్నారు ఈ మేరకు ఆయన శుక్రవారం మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ ఆఫీస్ ఓపెనింగ్ విచ్చేసిన సీఎం కేసీఆర్ గ్రామపంచాయతీలకు 10 లక్షలు ముఖ్యమంత్రి ప్రత్యేక నిధుల నుంచి వెంటనే గ్రామ పంచాయతీలకు నిధులను మంజూరు చేస్తున్నామని చెప్పి నెలలు గడుస్తున్నా నేటికీ నిధులను విడుదల చేయకపోవడం హాస్య స్పందంగా ఉందని అన్నారు ఇకనైనా వెంటనే స్పందించి గ్రామపంచాయతీలకు 10 లక్షలు విడుదల చేయాలని అన్నారు లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీల ముందు నిరసన దీక్షలు చేపడతామని హెచ్చరించారు.

# కొణిజర్ల మండలంలో పర్యటించిన విజయబాయి

## – పలు కుటుంబాలను పరామర్శ...

## – ఆర్థిక సాయం అందజేత..

**కొణిజర్ల, మార్చి 31 (మనం న్యూస్):** కొణిజర్ల మండలంలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి వైరా నియోజకవర్గ శాసనసభ ఇంచార్జి బానోత్ విజయబాయి, స్థానిక కొణిజర్ల ఎంపీపీ గోసు మధుతో కలిసి శుక్రవారం మండల వ్యాప్తంగా సుడిగాలి పర్యటన చేసినారు. పర్యటనలో భాగంగా కొండ వనమాల, రెడ్డిగూడెం, కొత్త కాచారం, పాత కాచారం, చిన్న మునగాల తదితర గ్రామాలలో పలు శుభకార్యాలలో పాల్గొని ఆశీర్వదించి, అనంతరం పలు కారణాలు చేత చనిపోయి, అనారోగ్యంతో ఉన్న పలువురిని పరామర్శించి వారిని ఓదార్చి, ధైర్యాన్ని చెప్పి, కొంత ఆర్థిక సాయం అందించినారు. ఈ కార్యక్రమంలో బానోత్ విజయబాయి, కొణిజర్ల ఎంపీపీ గోసు మధు, ఎంపీటీసీ లు గుండ్ల కోటేశ్వరరావు, మార్కపూడి అంబేద్కర్, మాజీ సర్పంచ్ లు బందారుపల్లి నాగేశ్వరరావు, నవల ముత్తయ్య, మద్దిన్ని కృష్ణ, నాయకులు రాయల పుల్లయ్య, చల్లగుండ్ల సురేష్,కొనకంచి మోషే, కనగంటి రావు, సూరబి వెంకటప్పయ్య, బందారు శ్రీను, నల్లమోతు లక్ష్మయ్య,కావూరి శ్రీనివాసరావు, ఎస్కె జాన్ పాషా, తుమ్మలపల్లి శివ, ఊటుకూరి రంజిత్, గండల నరేందర్, బైరెడ్డి సత్యనారాయణ, యాకాలపు నాగరాజు, పాపగంటి చిన్నబాబు, కాంపెల్లి సురేష్, రావూరి వేణు,సతీష్, సుధాకర్, వీరయ్య, జీవయ్య తదిత రులు పాల్గొన్నారు.



# అన్ని శాఖల సమన్వయంతో శ్రీరామనవమి మహోత్సవాలు విజయవంతం

## – జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 31 (మనం ప్రతినిధి) :** శ్రీరామనవమి మరియు సామ్రాజ్య పుష్కర పట్టాభిషేకం మహోత్సవాలు విజయవంతంగా నిర్వహించడం పట్ల జిల్లా కలెక్టర్ అనుదీప్ హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ఎప్పటికప్పుడు సమీక్షా సమావేశాలు నిర్వహించి, భద్రాచలం లో రద్దీని తట్టుకోవడానికి అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకొని విచ్చేసిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ వివరించారు. భద్రాచలంలో శ్రీరామ నవమి మరియు పుష్కర సామ్రాజ్య పట్టాభిషేకాలకు రెండు రోజులుగా దేశం నలుమూలల నుంచి లక్ష మందికిపైగా తరలివచ్చి ప్రత్యక్షంగా వేడుకలను తిలకించారు.జిల్లా యంత్రాంగం, అన్ని శాఖల సమన్వయంతో భక్తులకు ఎలాంటి చిన్న ఇబ్బంది కూడా కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసింది. భద్రత, పారిశుధ్యం మరియు ఆరోగ్యానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ ఈ కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించారు.ఈ కార్యక్రమం ఎంతో ప్రశాంత వాతావరణంలో జరిగిందని, దీనిని విజయవంతం చేయడానికి నిర్విరామంగా కృషి చేసిన అన్ని శాఖలకు జిల్లా అధికార యంత్రాంగం కృతజ్ఞతలు తెలియజేస్తోంది. పంచాయితీరాజ్, మిషన్ భగీరథ, ఎన్పిడిసిఎల్, రెవెన్యూ, ఇరిగేషన్, వైద్య, పోలీస్, ఎండోమెంట్ మరియు ఇతర శాఖల చురుకైన భాగస్వామ్యం ఈ కార్యక్రమాన్ని ఎంతో గొప్పగా విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషించింది. వేలాదిమంది ఉద్యోగులు నిబద్ధతతో పనిచేయడం వల్లనే ఇది సాధ్యపడింది.ఉత్సవాల ప్రాంగణాన్ని క్రమం తప్పకుండా శుభ్రపరచడం మరియు క్రిమిసంహారకం చేయడం, పారిశుద్ధ్యానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వడం వల్ల భక్తులు ఎంతో సంతృప్తి ని వ్యక్తం చేశారు.భక్తుల భద్రత విషయంలో పోలీసు శాఖ ఎక్కడా రాజీ పడకుండా భద్రాచలం నలువైపులా పెద్దఎత్తున మోహరించి ఎలాంటి చిన్న సంఘటన చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు.గతంలో కంటే చాలా మెరుగ్గా భక్తులకు ఉత్తమమైన అనుభూతిని, సంతృప్తిని అందించడంలో జిల్లా యంత్రాంగం నిబద్ధతతో కృషిచేయడం వల్లనే ఈ కార్యక్రమం విజయవంతం అయింది. భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడానికి ఈ విజయం ఒక స్ఫూర్తిగా తీసుకుని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసేందుకు జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉంటుంది.ఈ కార్యక్రమానికి దేశం నలుమూలల నుండి విచ్చేసి విజయవంతం చేసిన భక్తులందరికీ జిల్లా యంత్రాంగం కృతజ్ఞతలు తెలియజేస్తోంది. కార్యక్రమ నిర్వహణకు సహకరించిన అన్ని విభాగాలు, సాంఘిక సంస్థలు, అధికారులు, సిబ్బంది, పారిశుధ్య కార్మికులు మరియు సహకరించిన వ్యక్తులు అందరికి జిల్లా కలెక్టర్ అనుదీప్ కృతజ్ఞతలు తెలిపారు.

# వడగాళ్ల వానకు విరిగిన తాటి చెట్లు, విద్యుత్ స్తంభాలు



**ఆళ్లపల్లి, మార్చి 31 (మనం న్యూస్) :** మండల వ్యాప్తంగా శుక్రవారం కురిసిన భారీ వడగండ్ల వర్షానికి మర్కోడు గ్రామ సమీపంలోని వరి పొలాలలో తాటి చెట్టు విరిగిపడి కరెంటు తీగలపై పడడంతో కరెంటు స్తంభం విరిగి కరెంటుకు అంతరాయం వాటిల్లింది, భారీగా ఈదురుగాలులు రావడంతో ఇంటిపై రేకులు ఎగిరిపోయి గ్రామస్తులు ప్రజలు ఇబ్బందులకు పడ్డారు.

# ఉన్నత పాఠశాలలో ఘనంగా వీడ్కోలు సమావేశం




**బోనకల్, మార్చి 31 (మనం న్యూస్) :** మండల పరిధిలోని బోనకల్ గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం పదవ తరగతి విద్యార్థుల వీడుకోలు సమావేశం ఘనంగా నిర్వహించుకున్నారు సమావేశమునకు ముందుగా సరస్వతి పూజను నిర్వహించి అనంతరం పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమంలో విద్యార్థులు ఇంతకాలం ఉన్నత పాఠశాలలో చదువుకున్నందుకుగాను మాకు ఎంతో గర్వకారణంగా ఉందని ఉపాధ్యాయులతో ఉన్న అనుబంధాన్ని పంచుకున్నారు ఈరోజు నుండి పాఠశాలకు రాకుండా ఉండాలంటే ఎంతో బాధగా ఉంటుందని ఆవేదనను వెలగొచ్చారు తొమ్మిదో తరగతి విద్యార్థులు, పదవ తరగతి విద్యార్థులు ఒకరికొకరు బహుమతులను ప్రధానం చేసుకొని ఆనందాలను పంచుకున్నారు అనంతరం బోనకల్ పాఠశాలకు ఈ విద్యా సంవత్సరము 10వ తరగతి విద్యార్థులకు శ్రీ. అయ్యప్ప టైర్స్ నంబూరి నరసింహారావు పరీక్ష ప్యాడ్ లను, స్కేల్, కంపాస్ బాక్స్ అందించారు ఈ సందర్భంగా. బి. రత్నకుమారి ,ఎస్ఎంసి చైర్మన్ గుగులోత్ నాగేశ్వరావు , మరియు కే. శ్రీనివాస్ , శారదా , విజయలక్ష్మి , సురేష్ , శైలజ , రాఘవచార్యులు, గంటెల ఝాన్సీ ,అందరూ విద్యార్థులకు ఆశీస్సులు అందించారు. పరీక్షలు వ్రాయుటకు సూచనలిస్తూ (ఆల్ ద బెస్ట్) అభినందనలు తెలియజేశారు పరీక్షల నిర్వహణలో ఎవరు భయపడవద్దని బాగా చదువుకొని ధైర్యంగా పరీక్షలను వ్రాయాలని కోరినారు ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థిని విద్యార్థులు, స్నేహితులు, తల్లిదండ్రులు పెద్దలు గ్రామ ప్రజలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ 142 యూనియన్ ఆధ్వర్యంలో కమాండెంట్ జంగయ్యకు సన్మానం




**పాల్వంచ టౌన్, మార్చి 31 (మనం న్యూస్) :** కేటీపీయస్ కాంప్లెక్స్ లో ఎస్పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ గా విధులు నిర్వహిస్తు అడిషనల్ కమాండెంట్ గా పదోన్నతి పొందిన సి.జంగయ్య ని తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ హెచ్-142 రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె వి రామారావు ఆధ్వర్యంలో శుక్రవారం నాడు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా తో సత్కారించి,పుష్పగుచ్చం అందించి జాపికను బహుకరించారు. ఘనంగా సన్మానించారు ఈ సందర్బంగా కె.వి రామారావు మాట్లాడుతూ.మున్ముందు ఇంకా ఉన్నతమైన పదవులను అందుకోవాలని కోరారు.ఈ కార్యక్రమం లో యూనియన్ నాయకులు డి.సత్యారాజ్ స్టీవెన్,వెంపటి వెంకటేశ్వర్లు,షేక్ సయ్యేద్, టి.గోపయ్య,పి.శ్రీను పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి ఒంగోలు జాతి ఎద్దుల బల ప్రదర్శన

## జాతీయ స్థాయి మహిళ ప్రో కబడ్డీ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే కందాళ



**కూసుమంచి, మార్చి 31 (మనం న్యూస్) :** శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం సందర్భంగా, కూసుమంచి మండలం జీళ్ళచెర్వు గ్రామంలో, పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటూరి శేఖర్ యువసేన నిర్వహించిన, జాతీయస్థాయి ఒంగోలు జాతి ఎద్దుల బల ప్రదర్శన మరియు జాతీయస్థాయి మహిళ ప్రో కబడ్డీ పోటీలను పాలేరు శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి మరియు సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ,ఎమ్మెల్సీ తాత మధు ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ ఇంటూరు శేఖర్, జడ్పిటిసి ఇంటూరు బేబీ, ఎంపీపీ భానోత్ శ్రీనివాసరావు, కల్లూరుగూడెం సొసైటీ చైర్మన్ వాసంశెట్టి వెంకటేశ్వర్లు, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్ష కార్యదర్శులు వేముల వీరయ్య, ఆసిఫ్ పాషా, పార్టీ జిల్లా నాయకులు మల్లీ డి వెంకటేశ్వరరావు, నాలుగు మండలాల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, గ్రామ సర్పంచ్ కొండా సత్యం, ఎంపీటీసీ శ్రీను, ఇంటూరు శేఖర్ యువ సైన్యం, వివిధ జిల్లాలను నుండి వచ్చినటువంటి ఎద్దుల పోటీల రైతులు, కబడ్డీ క్రీడాకారులు, బిఆర్ఎస్ మండల నాయకులు కొక్కిరేణి సీతారాములు, సోషల్ మీడియా అధ్యక్షులు వాడిత్య బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# కొణిజర్ల మండలంలో పర్యటించిన విజయబాయి

## – పలు కుటుంబాలను పరామర్శ... – ఆర్థిక సాయం అందజేత..



**కొణిజర్ల, మార్చి 31 (మనం న్యూస్):** కొణిజర్ల మండలంలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి వైరా నియోజకవర్గ శాసనసభ ఇంచార్జి బానోత్ విజయబాయి, స్థానిక కొణిజర్ల ఎంపీపీ గోసు మధుతో కలిసి శుక్రవారం మండల వ్యాప్తంగా సుడిగాలి పర్యటన చేసినారు. పర్యటనలో భాగంగా కొండ వనమాల, రెడ్డిగూడెం, కొత్త కాచారం, పాత కాచారం, చిన్న మునగాల తదితర గ్రామాలలో పలు శుభకార్యాలలో పాల్గొని ఆశీర్వదించి, అనంతరం పలు కారణాలు చేత చనిపోయి, అనారోగ్యంతో ఉన్న పలువురిని పరామర్శించి వారిని ఓదార్చి, ధైర్యాన్ని చెప్పి, కొంత ఆర్థిక సాయం అందించినారు. ఈ కార్యక్రమంలో బానోత్ విజయబాయి, కొణిజర్ల ఎంపీపీ గోసు మధు, ఎంపీటీసీ లు గుండ్ల కోటేశ్వరరావు, మార్కపూడి అంబేద్కర్, మాజీ సర్పంచ్ లు బండారుపల్లి నాగేశ్వరావు, సవల ముత్తయ్య, మద్దిన్ని కృష్ణ, నాయకులు రాయల పుల్లయ్య, చల్లగుండ్ల సురేష్,కొనకంచి మోషే, కనగంటి రావు, సూరబి వెంకటప్పయ్య, బండారు శ్రీను, నల్లమోతు లక్ష్మయ్య,కావూరి శ్రీనివాసరావు, ఎస్కె జాన్ పాషా, తుమ్మలపల్లి శివ, ఊటుకూరి రంజిత్, గండల నరేందర్, బైరెడ్డి సత్యనారాయణ, యాకాలపు నాగరాజు, పాపగంటి చిన్నబాబు, కాంపెల్లి సురేష్, రావూరి వేణు,సతీష్, సుధాకర్, వీరయ్య, జీవయ్య తదితరులు పాల్గొన్నారు. లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీల ముందు నిరసన దీక్షలు చేపడతామని హెచ్చరించారు.

# కవిత మెమోరియల్ డిగ్రీ విద్యార్థుల ఇస్రో సందర్శన




**ఖమ్మం, మార్చి 31 (మనం న్యూస్) :** ఖమ్మం నగరం లోని కవిత మెమోరియల్ డిగ్రీ, పీజీ కళాశాలకు చెందిన డిగ్రీ ఫైనల్ ఇయర్ విద్యార్థులు సాంకేతిక విజ్ఞాన అవగాహన లో భాగంగా శుక్రవారం హైదరాబాద లోని జీడిమెట్లలో ఉన్న ఇస్రో (ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్), ఎన్ఆర్ఎస్సీ (నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్) ను సందర్శించారు. అంతరక్షి ప్రయోగిక సాటిలైట్‌లు, వాణిజ్య ఉపగ్రహాలు, వాటి అనువర్తనాలు, అభివృద్ధి, వాటికి చెందిన పరిజ్ఞానాన్ని, సమాజానికి విద్యార్థులకు అందించుట వంటి కార్యక్రమాలను అవగాహన పొందారు. ఈ సందర్శనలో సుమారు 60 మంది ఫైనల్ ఇయర్ విద్యార్థులు పాల్గొన్నారు. కళాశాల అధ్యాపకులు ఆర్. పాపారావు, నవీన్‌కుమార్‌లు సందర్శనలో పాల్గొన్నారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కోట అప్పిరెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వి. రమణారావు విద్యార్థులను ప్రశంసించారు.

# ఉత్పత్తి లక్ష్యాలను సాధిస్తున్నాం

**– సింగరేణి జీఎం జక్కం రమేష్ – మీడియా సమావేశంలో సింగరేణి వార్షిక ప్రగతి వెల్లడి**




**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 31 (మనం ప్రతినిధి) :** సింగరేణి సంస్థ మొత్తంలో 2022- 23 సంవత్సరానికి గాను ఓపెన్ కాస్ట్ (చేసి) అండర్ గ్రౌండ్ (యంజి) ఉత్పత్తి నిర్దేశిత లక్ష్యం 7 కోట్ల 37 లక్షల 34 వేల 399 కాగా 6 కోట్ల 69 లక్షల 4 వేల 960 టన్నుల ఉత్పత్తితో 91 శాతం లక్ష్యాన్ని చేరుకున్నట్టు జిఎం జక్కం రమేష్ తెలిపారు. శుక్రవారం రుద్రంపూర్ జిఎం కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సింగరేణి సంస్థ మొత్తంలో ప్రాంతాలవారీగా కొన్నిచోట్ల నూటికి నూరు శాతం పైగా ఉత్పత్తి లక్ష్యాలను సాధించినట్లు జి ఎం తెలిపారు. 2022 - 23 వార్షికంలో సంస్థ చేపట్టిన పనులు, కార్మికుల సంక్షేమంకై సంస్థ చేపట్టిన కార్యకలాపాల వివరాలను ఆయన వెల్లడించారు.

గతేడాది మే నెలలో 400 కోట్ల రూపాయల వ్యయంతో సమంతా సి.హెచ్.పి నిర్మాణం పూర్తయిన నాటినుండి, ఈ ఏడాది మార్చి 31 వరకు 50.30 లక్షల టన్నుల బొగ్గును 1821 రేకుల ద్వారా 'సమంతా' సి.హెచ్.పి నుండి రవాణా చేయటం జరిగింద నా, 2.5 కోట్లతో రూపాయల వ్యయంతో ' జికెఓసి' నందు ఏకొ పార్క్ ను ఎన్విరాన్ మెంటల్ క్లియరెన్స్ రెమిడిషన్ ప్లాన్ లో భాగంగా నిర్మించటం జరిగిందని జిఎం జక్కం రమేష్ తెలిపారు.2 కోట్ల రూపాయల వ్యయంతో ప్రగతివనం నందు రెండు యోగా పార్క్ లు , సైక్లింగ్ ట్రాక్ అరౌండ్ ది పార్క్ , కేఫటేరియ , వ్యూ పాయింట్ , బొటింగ్ బొటింగ్ డెక్ మరియు లైఫ్ గార్డ్ రూమ్ నిర్మాణం చేయటానికి నిర్ణయించటం జరిగిందని జిఎం తెలిపారు. 2022-2023 ఆర్థిక సంవత్సరానికి కొత్తగూడెం ఏరియా నుండి సి.ఎస్.ఆర్ బడ్జెట్ 3.69 కోట్లకు గాను 85 లక్షలను ఇప్పటివకు వినియోగించటం జరిగిందని, మిగిలిన బడ్జెట్ 2.84 కోట్ల పనులు ఇంకా జరుగుతున్నాయని, జరగాల్సినవి మరికొన్ని ఉన్నాయని జిఎం తెలిపారు. సత్తుపల్లి మరియు మైన్స్ రెస్క్యూ స్టేషన్ వద్ద కొత్తగూడెం ఏరియా కు సంబంధించి కార్మికుల సౌకర్యార్ధం నూతన జనరల్ మేనేజర్స్ ఆఫీసుల నిర్మాణానికి భూమి పూజ నిర్వహించటం జరిగిందని, మైన్స్ రెస్క్యూ స్టేషన్ వద్ద వర్క్ షాప్ నిర్మాణం పూర్తి అయిందని, మరియు స్టోర్స్ నిర్మాణం జరుగుతోందని జిఎం తెలిపారు. 'వఇకఎఓసఇ' పబ్లిక్ హియరింగ్ ను విజయవంతంగా నిర్వహించటం జరిగిందని,యూనియన్ మరియు కార్మికుల అభ్యర్థన మేరకు డిస్పెన్సరీలలో 2 షిఫ్ట్ లను నడుపుతూ రక్త పరీక్ష ల్యాబ్ సౌకర్యం కూడా ఏర్పాటు చేయటం జరిగిందని జిఎం జక్కం రమేష్ తెలిపారు.సత్తుపల్లి నుండి కొత్తగూడెం సి.హెచ్.పి వరకు 54 కి.మీ రైల్వే లైను నిర్మాణాన్ని సుమారు 1000 కోట్ల వ్యయంతో ఏర్పాటు చెయ్యటం జరిగిందని సత్తుపల్లి లో 352 క్వార్టర్ లను డబుల్ బెడ్ రూమ్ , డబుల్ టాయిలేట్ లతో నిర్మించి ఉద్యోగులకు అలాట్ చేయటం జరిగిందని తెలిపారు.కొత్తగూడెం ఏరియాలో 3 ఇంక్లైన్ బంగ్లాస్ వద్ద 83 ఆఫీసర్ క్వార్టర్ లను , మైన్స్ రెస్క్యూ స్టేషన్ వద్ద 60 ఎంసి టైప్ క్వార్టర్ లను , రుద్రంపూర్ ఏరియాలో 210 - ఎండి టైప్ క్వార్టర్ లను మరియు సత్తుపల్లి నందు 81 ఆఫీసర్ క్వార్టర్ లను సుమారు 174.5 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మాణ పనులను చేపట్టటం జరుగుతుందని జిఎం తెలిపారు. 2018 నుండి మెడికల్ ఇన్ వాలిడేషన్ / మరణించిన 633 మంది కార్మికుల వారసులకు కారుణ్య నియమకాలలో భాగంగా ఇప్పటివరకు 493 కార్మికుల వారసులకు ఉద్యోగాలను ఇవ్వటం జరిగింది మరియు 54 మంది కార్మికులకు లేదా వారి కుటుంబ సభ్యులకు ఏకమొత్తం 'ఎల్ ఎస్ పి' ను 25 లక్షల చొప్పున ఇవ్వటం జరిగిందని . ఈ 2023 సంవత్సరంలో 29 ( మూడు నెలల్లో ) మందికి కారుణ్య నియామక పత్రాలను ఇవ్వడం జరిగిందని జిఎం తెలిపారు.2018 నుండి ఇప్పటివరకు 2250 సిపిఆర్ఎంఎస్ హెల్త్ కార్డ్ లకు గాను 2223 సిపిఆర్ఎంఎస్ హెల్త్ కార్డ్ లు జారీ చేయటం జరిగిందని, ఫేస్ నెం . 8 సర్క్యులర్ చివరి తేదీ 2023 మార్చి 31 వరకు మొత్తం అర్హత కలిగిన మాజీ ఉద్యోగులు 259 మందిలో ఇప్పటి వరకు ధరఖాస్తు చేసుకున్న వారు 93 మంది కాగా, ఇంకా ధరఖాస్తు చేసుకోవలసిన వారు 166 మంది ఉన్నారని తెలిపారు.2022 వ సంవత్సరంలో 189 గ్రాట్యుటీ క్లెయిమ్ లకు గాను 130 క్లైమ్ లను సెటిల్ చేయటం జరిగింది . మిగిన 59 క్లైమ్ లను క్వార్టర్ ఖాళీ చేయకపోవటం వేలన చెల్లించలేక పోయామని జిఎం తెలిపారు. 2022 వ సంవత్సరంలో 297 ఎంప్లాయిూ పెన్ సన్ క్లెయింలను , 90 విడో పెన్ సన్ క్లైమ్ లను సెటిల్ చేయటం జరిగిందని జిఎం జక్కం రమేష్ తెలిపారు.2022 వ సంవత్సరంలో 306 మంది ఉద్యోగులకు హెచ్ బీ ఎల్ ఐ ఆర్ పథకంలో భాగంగా కంపెనీ నియమాలను అనుసరించి ఇంటి వడ్డీ మొత్తాన్ని చెల్లించటం జరిగిందని,సింగరేణి సేవా సంస్థ ( ఎస్ఎస్ఎస్ ) ద్వారా రామవరం , రుద్రంపూర్ , గౌతమ్ పూర్ , ములుగు గూడెం ( పెనగడప ) , ప్రశాంత్ నగర్ ( రామవరం ) సత్తుపల్లి ( రుద్రాక్షపల్లి ) నందు టైలరింగ్ 9 , ఫేషన్ డిజైనింగ్ బ్యూటీషియన్ - 1 , కంప్యూటర్ కోర్సు - 1 లలో 240 మంది నిరుద్యోగ పరిసర ప్రాంత మహిళలు శిక్షణ పొందుతున్నారని జిఎం జక్కం వివరించారు. టి ఎస్ ఎల్ పి ఆర్ బి ( తెలంగాణా స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూట్ మెంట్ బోర్డ్ ) నిర్వహించిన పరీక్షలలో క్వాలిఫై అయినటువంటి కొత్తగూడెం ఏరియా పరిసర ప్రాంత నిరుద్యోగ యువతి , యువకులకు ప్రొఫసర్ జయశంకర్ గ్రౌండ్స్ నందు 66 మందికి దేహధారుద్య పరీక్షకు శిక్షణ ( ఫిజికల్ ఎండ్యూరెన్స్ టెస్ట్ ట్రైనింగ్) ఇవ్వటం జరిగిందని వీరిలో 61 మంది ఫైనల్ పరీక్షకు అర్హత సాధించారని జిఎం తెలిపారు. ప్రాజెక్ట్ ప్రభావిత మరియు పరిసర ప్రాంతాల కాలనీలు / గ్రామాలలో ఉచిత మెడికల్ క్యాంప్ లను నిర్వహించడం జరిగిందని, 25 పరిసర ప్రాంతాల కాలనీలు / గ్రామాలలో 65 మెడికల్ క్యాంప్ లను నిర్వహించి సుమారు 6501 మందిని పరీక్షించి తగిన మందులను ఉచితంగా ఇవ్వటం జరిగిందని జిఎం జక్కం రమేష్ తెలిపారు. ఈ మీడియా సమావేశంలో ఎస్ ఓ టు జి ఎం ఎం శ్రీ రమేష్ ఏరియా ఇంజనీర్ ఇంచార్జ్ వి వెంకటేశ్వర్లు, ఏజీఎం సివిల్ టి సూర్యనారాయణ ఏజీపీ పర్సనల్ పి శామ్యూల్ సుధాకర్, డీజీఎం ఫైనాన్స్ టి రాజశేఖర్ డిజిఎం ఐఈడి ఎం యోహన్, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ రమణారెడ్డి సీనియర్ పర్సనల్ ఆఫీసర్ జి సుధాకర్ కమ్యూనికేషన్ అండ్ కోఆర్డినేషన్ నాగరాజు కమ్యూనికేషన్ కోఆర్డినేషన్ ఎస్ ఎస్ ఎస్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# కరాటే ఆత్మరక్షణకు దోహదపడుతుంది

**– విశ్వశాంతి కరాటే ముగింపు ఉత్సవాల్లో బెటాలియన్ దళాధిపతి జమీల్ పాష**

**సత్తుపల్లి టౌన్, మార్చి 31 (మనం న్యూస్) :** కరాటే ఆత్మ రక్షణకు దోహదపడుతుంది. ప్రస్తుత పరిస్థితుల్లో శారీరక వ్యాయామం ఎంతో అవసరం. చదవంటే మార్కులు, ర్యాంకులు మాత్రమే కాదు. క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, పోటీ తత్వం, నైతిక, మానవీయ విలువలు పెంపొందించడం చదువులో భాగం కావాలని 15వ పోలీస్ బెటాలియన్ దళాధిపతి జమీల్ పాషా అన్నారు.కరాటే నేషనల్ రిఫరీ పిచ్చయ్య ఆధ్వర్యంలో సత్తుపల్లి విశ్వశాంతి విద్యాలయంలో కరాటే లో శిక్షణ ఇచ్చారు. విశ్వశాంతి ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు అధ్యక్షతన ముగింపు ఉత్సవంలో భాగంగా కరాటేలో శిక్షణ పొందిన విద్యార్థులకు శుక్రవారం పోలీస్ బెటాలియన్ దళాధిపతి జమీల్ భాష ముఖ్యఅతిథిగా హాజరై ప్రశంస పత్రాలు అందజేశారు. సహాయ దళాధిపతి శ్రీనివాసరావు మాట్లాడుతూ... విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి పాఠశాల కేంద్ర బిందువు కావాలని



సూచించారు.. కరాటే నేషనల్ రిఫరీ పిచ్చయ్య మాట్లాడుతూ... విశ్వశాంతి లో విద్యార్థులకు చదువుతో పాటు వ్యాయామం, వ్యక్తిత్వ వికాసంలో భాగంగా కరాటే ,డాన్స్, హ్యాండ్ రైటింగ్ తదితర కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా జరిగిన కరాటే ప్రదర్శన తోటి విద్యార్థులు, వారి తల్లిదండ్రులను ఆకట్టుకుంది. సత్తుపల్లి బార్ అసోసియేషన్ కార్యదర్శి వెంకట్రావు తదితర ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అంధత్వ రహిత తెలంగాణే లక్ష్యం

**– ఎంపీపీ అలేఖ్య వినీల్**

**– 2వ విడత కంటి వెలుగు ప్రారంభించిన ఎంపీపీ లక్కినేని అలేఖ్య వినీల్**



**సత్తుపల్లి టౌన్, మార్చి 31 (మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చెప్పటిన కంటి వెలుగు కార్యక్రమం పెనుబల్లి మండలం వంగామొత్యాలబంజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ భూక్య పంతులీ ఆధ్వర్యంలో ఈరోజు కంటి వెలుగు కార్యక్రమం ను ఎంపీపీ లక్కినేని అలేఖ్య వినీల్ ముఖ్య అతిధిగా పాల్గోని ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో ఎంపీపీ అలేఖ్య వినీల్మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య సంరక్షణకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ,అంధత్వ రహిత తెలంగాణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కంటి వెలుగు రెండవ విడత కార్యక్రమాన్నిచేపట్టినది అని పేర్కొన్నారు. ఈసందర్భంగా ప్రజలు అందరూ కూడ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు .ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ భూక్య పంతులీ, స్థానిక ఎంపీటీసీ వంగా ఝాన్సీనిరంజన్ గౌడ్, కల్లూరు సీడీసీ చైర్మన్ ముక్కర భూపాల్ రెడ్డి, పెనుబల్లి మండల బి ఆర్ ఎస్ అధ్యక్షులు కనకాల వెంకటరావు, పెనుబల్లి మండల బి ఆర్ ఎస్ ప్రధాన కార్యదర్శి భూక్యా ప్రసాద్, బి ఆర్ ఎస్ పెనుబల్లి మండల యూత్ వింగ్ వంగా నిరంజన్ గౌడ్, బి ఆర్ ఎస్ గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి గోదా శ్రీనివాసరావు, సోషల్ మీడియా మరీదు చంద్రశేఖర్, నీలాదీశ్వర ఆలయ డైరెక్టర్ వంగా సురేష్, గోగినేని రమేష్, కిన్నెర ప్రసాద్,పస్తం సంజీవ, గంధం దుర్గయ్య,పంచాయితీ సెక్రటరీ రవి మరియు సిబ్బంది, ఏఎన్ఎంలు మంగతాయారు, రాణి,ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది, గ్రామస్తులు, బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఉన్నత పాఠశాలలో ఘనంగా వీడ్కోలు సమావేశం



**బోనకల్, మార్చి 31 (మనం న్యూస్) :** మండల పరిధిలోని బోనకల్ గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం పదవ తరగతి విద్యార్థుల వీడుకోలు సమావేశం ఘనంగా నిర్వహించు కున్నారు సమావేశమునకు ముందుగా సరస్వతి పూజను నిర్వహించి అనంతరం పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమంలో విద్యార్థులు ఇంతకాలం ఉన్నత పాఠశాలలో చదువుకున్నందుకుగాను మాకు ఎంతో గర్వకారణంగా ఉందని ఉపాధ్యాయులతో ఉన్న అనుబంధాన్ని పంచుకున్నారు ఈరోజు నుండి పాఠశాలకు రాకుండా ఉండాలంటే ఎంతో బాధగా ఉంటుందని ఆవేదనను వెలగొచ్చారు తొమ్మిదో తరగతి విద్యార్థులు, పదవ తరగతి విద్యార్థులు ఒకరికొకరు బహుమతులను ప్రధానం చేసుకొని ఆనందాలను పంచుకున్నారు అనంతరం బోనకల్ పాఠశాలకు ఈ విద్యా సంవత్సరము 10వ తరగతి విద్యార్థులకు శ్రీ. అయ్యప్ప టైర్స్ నంబూరి నరసింహారావు పరీక్ష ప్యాడ్ లను, స్కేల్, కంపాస్ బాక్స్ అందించారు ఈ సందర్భంగా. బి. రత్నకుమారి ,ఎస్ఎంసి చైర్మన్ గుగులోత్ నాగేశ్వరావు , మరియు కే. శ్రీనివాస్ , శారదా , విజయలక్ష్మి , సురేష్ , శైలజ , రాఘవచార్యులు, గంటెల ఝాన్సీ ,అందరూ విద్యార్థులకు ఆశీస్సులు అందించారు. పరీక్షలు వ్రాయుటకు సూచనలిస్తూ (ఆల్ ద బెస్ట్) అభినందనలు తెలియజేశారు పరీక్షల నిర్వహణలో ఎవరు భయపడవద్దని బాగా చదువుకొని ధైర్యంగా పరీక్షలను వ్రాయాలని కోరినారు ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థిని విద్యార్థులు, స్నేహితులు, తల్లిదండ్రులు పెద్దలు గ్రామ ప్రజలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ బాలాజీ బుడియ బాపు జాతర మహోత్సవం



**పాల్వంచ రూరల్, మార్చి 31 (మనం న్యూస్):** మండల పరిధిలో గల ఉల్వనూర్ గ్రామపంచాయతీ లోని లక్ష్మీదేవిపల్లి గ్రామంలో శుక్రవారం శ్రీశ్రీశ్రీ బాలాజీ బుడియ బాపు జాతర మహోత్సవం భోగ్ బండారు కార్యక్రమం బోడ భాస్కర్ మహారాజ్ భారతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జె ఎం బి జగదంబ మేరమ్మ తో పాటు బుడియా బాపు గిరిజన సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు రాములు నాయక్ సేవాలాల్ సేన జిల్లా ఉపాధ్యక్షులు గూగులోత్ బద్రు నాయక్ చందు మహారాజ్ రామ్ పాల్ మహారాజ్ లక్ష్మణ్ మహారాజ్ సర్పంచ్ బానోత్ బిక్షం సురేష్ కబీర్ దిలీప్ గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ రహదారి నిబంధనలు పాటించేలా అవగాహన కల్పించాలి

## – కలెక్టర్ వి.పి. గౌతమ్



**ఖమ్మం, మార్చి 31 (మనం బ్యూరో)** : ప్రతి ఒక్కరూ రహదారి నిబంధనలు పాటించేలా అవగాహన కల్పించాలని, దీంతో ప్రమాదాలు గణనీయంగా తగ్గించవచ్చని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శుక్రవారం ఐడిఓసి సమావేశ మందిరంలో రహదారి భద్రత కార్యక్రమాలపై డిస్ట్రిక్ట్ రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్. వారియర్ తో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రోడ్డు భద్రత కు అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు. కూడళ్ల విస్తరణ, అభివృద్ధి పనులు చేపట్టాలని ఆయన తెలిపారు. జిల్లాలోని నేషనల్ హైవే పోనూ మిగులు రోడ్ల విస్తరణకు చర్యలు చేపట్టాలన్నారు. క్రొత్తగా చేపట్టిన హైవే ప్రాజెక్టుల వద్ద హెచ్చరిక బోర్డులు, లైటింగ్ ఏర్పాట్లు చేయాలన్నారు. ఆర్వోబి ల క్రింద అందుబాటులో ఉన్న స్థలంలో ఆక్రమణల తొలగింపుచేసి, ఆటోల, టూ వీలర్ల పార్కింగ్ తదితర అవసరాల కొరకు వినియోగించాలన్నారు. ఆర్ అండ్ బి రోడ్లపై చట్ట వ్యతిరేక కార్యకలాపాలను అరికట్టాలన్నారు. రోడ్ల కిరువైపులా ఆక్రమణల తొలగింపు చేయాలన్నారు. ఆసుపత్రిలో న్యూరో, ఆర్థోపెడిక్ సర్జన్లు అందుబాటులో ఉంచాలని, ట్రామా కేర్ సిబ్బంది తగినంత ఉండాలని అన్నారు. స్కూల్, కళాశాల పిల్లలకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. సోలార్ బ్లింకర్లు, రోడ్డు భద్రతా సంబంధ పనులు 15 ఏప్రిల్ కల్లా పూర్తి చేయాలన్నారు.పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్. వారియర్ మాట్లాడుతూ, జంక్షన్ల అభివృద్ధి పై పోలీస్ అధికారులు దృష్టి పెట్టాలన్నారు. ర్యాష్ డ్రైవింగ్, మద్యపానం సేవించి డ్రైవింగ్ చేసే వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. హైవే రహదారుల అభివృద్ధికి నేషనల్ హైవే అధికారులు, ఎసిపిలు జాయింట్ ఇన్స్పెక్షన్ చేయాలని అన్నారు. బైక్ నడుపుతున్నప్పుడు హెల్మెట్ ధరించేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో ఖమ్మం మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, అదనపు డిసిపి ఏఎస్ సి బోస్, ఇఇ శ్యామ్ ప్రసాద్, జిల్లా వైద్య, ఆరోగ్య అధికారిణి డా. బి. మాలతి, ఇఇ పీఆర్ కెవికె. శ్రీనివాస్, జిల్లా రవాణాధికారి టి. కిషన్ రావు, నేషనల్ హైవే పిడి దుర్గాప్రసాద్, ఏఎస్పీలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జమ్ముల సీతారామరెడ్డి పై తక్షణమే ఎస్టి, ఎస్సీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

- కూల్చేసిన భూమిలో మరల స్థిరనివాసం ఉంటున్న ఆ కుటుంబ సభ్యులు
- పట్టా పాస్ బుక్స్ ఉన్నాయ్ కనుక ఎఫ్ఐఆర్ చేస్తామని హామీ ఇచ్చిన డి.ఎస్.పి
- పట్టా పాస్ బుక్స్ మరియు పహానీలు ఎస్ఐకి అందజేత
- తక్షణమే రెవెన్యూ అధికారులు స్పందించాలని డిమాండ్



**పాల్వంచ టౌన్, మార్చి 31 (మనం న్యూస్)** : మా సంపూర్ణ అనుభవములో ఉన్న సేద్యపు పట్టా భూమి యందు సాగుచేస్తున్న మా భూమిలో వేసుకున్న స్థిరనివాసాన్ని కూలగొట్టి కాలువలో పడేసిన పాల్వంచకి చెందిన జమ్ముల సీతారామరెడ్డి మరియు అతని అనుచరుల పై పాల్వంచ టౌన్ పోలీస్ స్టేషన్ నందు 27/3/23 నాడు పిర్యాదు చేసామని అన్నారు. తర్వాత మరల స్థిరనివాసం నిర్మించుకొని భూమి లోనే నివాసం ఉంటున్నానాని తాటి వేంకట రమణ మరియు కుటుంబ సభ్యులు తెలిపారు.పోలీస్ స్టేషన్లో చేసిన ఫిర్యాదు నేను అనగా తాటి వెంకట రమణ భర్త రాములు కులం,ఎస్టి కోయ,వృత్తి వ్యవసాయం,నివాసం బంగారుజాల గ్రామము,పాల్వంచ మండలం,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కు చెందిన వారమని మాకు పాల్వంచ మండలం పాల్వంచ రెవిన్యూ పరిధిలో గల సర్వే నెం:999 లోని బంగారుజాల గ్రామ శివారులో నాకొడుకు వెంకటప్రసాద్ పేరా సబ్-డివిజన్ నెం999/156 యందు ఐదు ఎకరాలు,నా భర్త రాములు పేరా 999/157 యందు ఐదు ఎకరాలు మొత్తం 10 ఎకరాల సాగుభూమి గలదు,సదరు భూమిని యందు సాగుచేస్తున్న సమయంలో తేది:24 23/3/2023 నాడు మా భూమిని సాగుచేస్తున్న జమ్ముల సీతారామరెడ్డి అనుచరులు మా భూమిలో వేసుకున్న స్థిర నివాసాన్ని కూలగొట్టి పడవేసి,నన్ను నా కుమారులని ట్రాక్టర్ తో డీ కొట్టి చంపూతా అని బెదిరించి,నన్ను నా కుమారులను కులం పేరుతో దుసించి, ట్రాక్టర్ టీఎస్ 04 యూఏ 7327 తో డీకొట్టే సమయంలో త్రుటిలో తపించుకొని 27/3/23 నాడు పాల్వంచ పోలీస్ వారికి పిర్యాదు చేసేమని తెలిపారు అనంతరం పాల్వంచ డి.ఎస్.పి ని కలిసి జరిగిన విషయం తెలియపరచగా పట్టా పాస్ బుక్స్ ఉంటే తప్పకుండా ఎఫ్ ఐ ఆర్ చేసి పాల్వంచ తహసీల్దార్ కి ఫార్వడ్ చేస్తామని హామీ ఇవ్వండి జరిగింది, అన్నారు అలాగే ఈ సందర్భంగా తాటి వెంకట రమణ మాట్లాడు రెవిన్యూ అధికారుల నిర్లక్ష్యం వల్లే భూ అక్రమ దారులు రెచ్చి పోతున్నారు,అని వాపోతూ ఇకనైనా రెవిన్యూ అధికారులు తక్షణమే స్పందించి మాకు న్యాయం చేసి పరిష్కారం చేయవలసినదిగా కోరుతూ డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.

# గవర్నర్‌కు స్వాగతం పలికిన కలెక్టర్, ఎస్పీ

**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 31 (మనం ప్రతినిధి)** : పుష్కర మహా పట్టాభిషేకం మహోత్సవంలో పాల్గొనడానికి విచ్చేసిన గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందరరాజన్ కు కొత్తగూడెం రైల్వే స్టేషన్ లో శుక్రవారం వేకువజామున జిల్లా కలెక్టర్ అనుదీప్, ఎస్పీ డాక్టర్ వినీత్ జి, ఐటిడిఎ పిఓ గౌతంలు స్వాగతం పలికారు. గతంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళ్ సౌందర రాజన్ కొత్తగూడెం పర్యటనకు వచ్చినప్పుడు అధికారులు ఎవరు ఆమెకు ప్రోటోకాల్ పాటించకపోవడం గమనార్హం.





# అకాల వర్షాలకు అపార పంట నష్టం



**ఎర్రుపాలెం, మార్చి 31 (మనం న్యూస్)**: శుక్రవారం ఈదురుగాలితో కూడిన వర్షానికి ఎర్రుపాలెం మండలంలోని పలు గ్రామాల్లో పరమైన పంట నష్టం జరిగిందని రైతులు తెలియ జేస్తున్నారు. ముఖ్యంగా మొక్కజొన్న పంట , మామిడి పంట రైతులు బాగా నష్టపోయారని వారు తెలియజేస్తున్నారు. ఇప్పుడే కంకి దశలో ఉన్న మొక్కజొన్న పంట నేలకు వరగటంతో పంట నష్టం జరిగింది. ఆరుగాలం పండించి మొక్కజొన్న మామిడి మొదలైన పంటలు చివరకు చేతికొస్తాయనే దశలో అకాల వర్షం కారణంగా పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని మండలంలోని పలు గ్రామాల రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు. దీనికి సంబంధించిన అధికారులు వెంటనే స్పందించి పంట నష్టం అంచనావేసి ప్రభుత్వానికి నివేదిక ఇచ్చి రైతులను ఆదుకోవాలని అయ్యవారిగూడెం సర్పంచ్ గోసు రామారావు మీడియా ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# మండలంలో గాలివాన భీభత్సం





**కొత్తగూడెం/జూలూరుపాడు, మార్చి 31 (మనం ప్రతినిధి)** : జూలూరుపాడు మండలంలో శుక్రవారం మధ్యాహ్నం గాలివాన బీభత్సం సృష్టించింది. హఠాత్తుగా మబ్బులు కన్నుకొని విపరీతమైన వేగంతో గాలులు ఇచ్చిన దాటికి ప్రజలు భయాందోళనకు గురయ్యారు. గాలి వానకి తోడు పిడుగులు కూడా పడటంతో ప్రజలు ఆందోళన చెందారు. అకాల గాలివాన బీభత్సవంతో రోడ్లపై వృక్షాలు అడ్డంగా పడడంతో జూలూరుపాడు మండలం కాకర్ల గ్రామానికి రాకపోకలు బంద్ అయ్యాయి. కాలియా తండా గ్రామానికి చెందిన మాలోత్ బాబురావు ద్విచక్ర వాహనంపై చెట్టు పడడంతో ద్విచక్ర వాహనం ధ్వంసమైంది. కరివారిగూడెం గ్రామ రైతుల మొక్కజొన్న గాలి వాన కి నేల మట్టం అయినది సత్తాని నరసింహ రావు, రామావత్ నరసింహ రావు, రామవత్ వెంకటేశ్వర్లు, దారావత్ వేణు, గుగులోత్ మానసింగ్, వడ్డే బాబు, పుల్లయ్య, తీట్ల అశోక్ రైతులకు సంభందించి సుమారు 18ఎకరాలు పంట నష్టం జరిగింది. ఈ గ్రామంలో గాలి వాన బీభత్సానికి కొందరి ఇళ్ల పైకప్పులు లేచిపోయాయి.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఆర్థిక చేయూత



**బోనకల్, మార్చి 31 (మనం న్యూస్)** : మండలంలో గోవింద పురం జడ్పీఎస్ఎస్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం 6 వ తరగతి నుంచి 10 వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు హాజరు పట్టికలో హాజరు శాతం ఎక్కువ ఉన్నవారికి మరియు పదవ తరగతిలో మంచి మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు అనేక రకాల గిఫ్ట్ లను విద్యార్థులకు విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లు జామెంట్రీ బాక్స్ లను పెన్నులు టీచర్స్ చేతుల మీదుగా అందజేశారు ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూపరీక్షలు వ్రాయుటకు సూచనలిస్తూ ప్రతి ఒక్క విద్యార్థి నీ విద్యార్థులకు ఆల్ ద బెస్ట్) అభినందనలు తెలియజేశారు పరీక్షల నిర్వహణలో ఎవరు భయపడవద్దని బాగా చదువుకొని ధైర్యంగా పరీక్షలను వ్రాయాలని కోరినారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీ రాజ్యం పిల్లల మర్రి శివ బాలస్వామి పాఠశాల సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సిపిఎస్ పాఠశాల వార్షికోత్సవం




**మధిర, మార్చి 31 (మనం న్యూస్)**: సిపిఎస్ పాఠశాల వార్షికోత్సవం ఘనంగా నిర్వహించబడింది. క్రీడల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు సి ఐ మురళి బహుమతులు అందజేశారు. అలాగే పదవ తరగతి విద్యార్థులకు పూర్తి పరీక్షల సామాగ్రిని మునిసిపల్ చైర్ పర్సన్ శ్రీమతి లత , కమిషనర్ రమాదేవి , ఏ ఎం ఓ రవికుమార్లు అందజేశారు. విద్యార్థులకు సకల విద్యాపర సౌకర్యాలను కల్పించినట్లు పాఠశాల హెచ్ ఎం డాక్టర్ దయాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సకల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఎస్ఎంసి చైర్మన్ రాఘవులు పాల్గొన్నారు.

# మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న గౌతమ్ పూర్ సర్పంచ్ పోడియం సుజాత

**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 31 (మనం ప్రతినిధి) :** 2021–22 సంవత్సరానికి గాను జాతీయ పంచాయతీ అవార్డ్ గౌతమ్ పూర్ గ్రామపంచాయతీ రాష్ట్ర హెల్ది గ్రామ పంచాయతీ అవార్డు దక్కించుకుంది. ఈ అవార్డును తెలంగాణ ఐటి శాఖ మంత్రి కేటీ రామారావు, పంచాయతీ రాజ్ గ్రామ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు చేతుల మీదుగా గౌతంపూర్ సర్పంచ్ ఉన్నత విద్యావంతులు పోడియం సుజాత సర్పంచ్ గౌతంపూర్ హైదరాబాదు రాజేంద్రనగర్ లోని ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీలో శుక్రవారం అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, 4 సంవత్సరాల కాలంలో పడ్డ కష్టానికి ఫలితమే ఈఅవారడ్స్ అని, గ్రామంలో ఎక్కడ కూడా చెత్త లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రత, బహిరంగ మల విసర్జన నిర్మూలన, మరుగుదొడ్లు నిర్మాణం, కరోనా సమయాన వీధి వీధికి మురికి కాలువల లో ప్రతిరోజు సానిటేజింగ్ తో పాటు బ్లీచింగ్ చల్లించడం జరిగినది, వీధులలో దోమల మందు ఫాగింగ్ చేపించడం జరిగినది, గ్రామపంచాయతీలో రెండు పల్లె దవాఖానాలు నిర్మించుకోవడం జరిగినది, ప్రతిరోజు ప్రతి ఇంటి చెత్తను తీసుకువెళ్లడానికి ఇంటింటికి చెత్త బండి రావడం, నీటి సంరక్షించేందుకు ఇంకుడు గుంతలు, నూతనంగా విద్యుత్ లైన్లుకు విద్యుత్ దీపాలు అమర్చుట,పాటశాలలో అభివృద్ధి,ఎంతో మందికి ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం కింద ఉచిత గ్యాస్ పంపిణీ చేయడం, ఎన్నోసంవత్సరాలుగా నిరీక్షిస్తున్న వృద్ధులకు వితంతువులకు నూతన ఆసరా పింఛన్లు ఇప్పివ్వడం, నూతనంగా ఎంతో మందికి దగ్గరుండి కళ్యాణ లక్ష్మి చెక్కులు ఇప్పించడం, పిల్లలు ఆడుకోవడానికి రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా 3పార్కులు వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయడం, అదేవిధంగా వర్షపు నీరుతో పెద్ద పెద్ద గుంటలుగా నిండి ఉండి పందులు క్రిమి కీటకాలు స్థావరాలుగా ఉన్న ప్రదేశాలలో, పార్కులు నిర్మించడం ఇతర



ప్రదేశాలలోని నీటి మడుగులను మట్టితో నింపి చెట్లు పెంచడం వంటి కార్యక్రమాలు చేయడం జరిగినది, స్మశాన వాటిక, డంపింగ్ షెడ్డు మరియు తడి చెత్త పొడి చెత్త వేరు చేయడం అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలోనే మొట్టమొదటిసారి కృత్రిమంగా ఎరువు తయారు చేయడం వలన గౌతమ్ పూర్ పంచాయతీకి దక్కిందని, నిరుపయోగంగా అసాంఘిక కార్యక్రమాలకు అడ్డగా మారిన జిమ్ రూమును. గ్రామపంచాయతీ కార్యాలయంగా అభివృద్ధి చేయడం, చేతిబోర్లు వేపించడం జరిగినది దేవాలయాల అభివృద్ధికి కృషి చేయడం, ఎన్నో పూల మొక్కలు, పండ్ల మొక్కలు అహ్లాధకరమైన వాతావరణాన్ని సృష్టించడం లాంటి చాలా అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని, ఇంకా జరుగుతాయని, ఇంతటి ప్రతిష్ఠాత్మక జాతీయ పంచాయతీ అవారడ్స్ లలో అవార్డు దక్కింది అంటే పంచాయతీ అభివృద్ధికి సహకరించినటువంటి ముఖ్యంగా గౌతమ్ పూర్ గ్రామ ప్రజలందరికీ, గ్రామపంచాయతీ పాలకవర్గానికి, (మల్టీపర్పస్ వర్కర్లకి) పారిశుద్ధ్య కార్మికులకు, ఎఎన్ఎం లకు ఆశ వర్కర్లకు, గ్రామ పంచాయతీ సెక్రెటరీకి ముఖ్యంగా తామందరి సమిష్టి కష్టాన్ని గుర్తించి అవార్డు ఇచ్చిన కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వానికి సర్పంచ్ పోడియం సుజాత ధన్యవాదాలు తెలిపారు.

# మహిళలకు మెరుగైన సేవలు : కలెక్టర్ వి.పి. గౌతమ్





**ఖమ్మం, మార్చి 31 (మనం బ్యూరో) :** ఆరోగ్య మహిళ కార్యక్రమంలో భాగంగా మహిళలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శుక్రవారం కలెక్టర్ జిల్లా ప్రధాన ఆసుపత్రిలో ఆరోగ్య మహిళ కు సంబంధించి చేపడుతున్న సేవల ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆరోగ్య మహిళ కేసులు పెరగాలని, ఈ దిశగా మహిళలకు అవగాహన కల్పించాలని అన్నారు. కేసుల వివరాలు ఎప్పటికప్పుడు ఆన్లైన్ లో నమోదు చేయాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుండి రెఫరల్ కేసుల సంఖ్య పెరగాలన్నారు. మెమో థెరపీ కేసులు రోజుకు కనీసం 50 చేపట్టాలన్నారు. 35 సంవత్సరాలు దాటిన మహిళలందరికి బ్రెస్ట్ క్యాన్సర్ సంబంధ స్క్రీనింగ్ చేయాలని, ఈ దిశగా మహిళలందరికి బ్రెస్ట్ క్యాన్సర్ పై అవగాహన కల్పించాలని అన్నారు. ఒకసారి డిటెక్ట్ అయ్యాక కాకుండా ముందే స్క్రీనింగ్ చేస్తే, నార్మల్ లేదా ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా ముందుగానే తెలుసుకొని, నియంత్రణ చేయవచ్చన్నారు. రెఫరల్ కేసులను 102 లో తీసుకొని రావాలని, ఆరోగ్య మహిళ కేంద్ర స్టాఫ్ నర్సులు, సిబ్బంది అట్టి కేసులను ఫాలో అప్ చేయాలని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. రాజేశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. బి.మాలతి, ఆసుపత్రి పర్యవేక్షకులు డా.వెంకటేశ్వర్లు, వైద్యాధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన జడ్పీ చైర్మన్

**మధిర, మార్చి 31 (మనం న్యూస్) :** పేదల కళ్ళల్లో ఆనందం నింపడం కోసమే కంటి వెలుగు పథకం ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్నట్లు జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు పేర్కొన్నారు. శుక్రవారం నాడు మధిర మండలం ఇల్లూరు గ్రామం లో ఏర్పాటు చేసిన రెండవ విడత కంటి వెలుగు పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద కుటుంబాలకు అండగా నిలవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కంటి వెలుగు అమలు చేస్తున్నట్లు తెలిపారు కంటి వెలుగు శిబిరం లో వైద్యులు



అందుబాటులో ఉండి పరీక్షలు చేసిన అనంతరం వారికి అవసరమైన కంటి అద్దాలను అందించడం జరుగుతోందని పేర్కొన్నారు ప్రజలెవరు కంటి సమస్యల తో బాధపడవద్దనే లక్ష్యం తో కంటి పరీక్షలు నిర్వహించి అద్దాలతో పాటుగా మందులు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు వేలాది కుటుంబాలకు అండగా మారిన బృహత్తర పథకం కంటి వెలుగు అన్నారు ముఖ్యమంత్రి కేసీఆర్ ముందు చూపుతో పేద కుటుంబాలకు భరోసా కలుగుతుందని స్పష్టం చేశారు ఈ కంటి వెలుగు ను అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

# స్వర్ణ పథకాలు సాధించిన సాయిస్ఫూర్తి డిఏవి స్కూల్ విద్యార్థులు

**సత్తుపల్లి, మార్చి 31 (మనం న్యూస్) :** ఈ నేల 29 30 తేదీల్లో నవిలీమ్ పట్టణం, గోవా లో గల శ్రీ మనోహర్ పారేకర్ ఇండోర్ స్టేడియంలో జరిగిన ఏషియన్ ఇంటర్నేషనల్ కరాటే ఛాంపియన్షిప్ 2023లో పున కొషి పోటోఖాన్ స్పోరట్స్




కరాటే అసోసియేషన్ ఇండియా కరాటే మాస్టర్ పీహన్ ఎర్ర శ్రీకాంత్ సౌజన్యంతో సత్తుపల్లి మండలం బి గంగారంలో గల సాహిస్ఫూర్తి డి ఏవి స్కూల్ విద్యార్థులు స్వర్ణ పథకాలు సాధించారు, ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ చిదానంద్ పనెగావ్ విద్యార్థులను అభినందించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాఠశాలలో విద్యార్థులు 22 విభాగాల్లో పాల్గొనగా మొత్తం తొమ్మిది స్వర్ణ పథకాలు, ఒక రచయిత పథకం మొత్తం పది పథకాలు సాధించాలని తెలిపారు, రాజ్యసభ సభ్యులు బండి పార్థసారథి రెడ్డి, డిఏవి తెలంగాణ రీజినల్ ఆఫీసర్, శేషాద్రి, సాయిస్ఫూర్తి డిఏవి స్కూల్ చైర్మన్ దాసరి ప్రభాకర్ రెడ్డి, రేపు వస్తున్నా ఎడ్యుకేషనల్ ట్రస్ట్, చైర్మన్ బండి అన్విత రెడ్డి, సాయిస్ఫూర్తి కళాశాల డైరెక్టర్ సిహెచ్ విజయ్ కుమార్ తో పాటు పలువురు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

# భద్రాచలం న్యాయవాదుల సంఘం నూతన అధ్యక్షుడిగా కోట దేవదానం

**భద్రాచలం, మార్చి 31 (మనం న్యూస్) :** భద్రాచలం న్యాయవాదుల సంఘానికి జరిగిన ఎన్నికల్లో 6 ఓట్ల మెజార్టీతో కోట దేవదానం విజయం సాధించినట్టు భద్రాచలం అడ్వకేట్స్ అసోషియేషన్



ఎన్నికల అధికారి కె విద్యా సాగర్ , అంబేద్కర్ లు తెలిపారు. శుక్రవారం భద్రాచలం కోర్ట్ ప్రాంగణంలో 2023–24 సంవత్సరానికి అడ్వకేట్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గము ఎన్నికలు జరిగాయి.న్యాయవాదుల ఎన్నికలలో ప్రెసిడెంట్ గా కోట దేవదానం ,వైస్ ప్రెసిడెంట్ గా పులుసు తరుణి ,జనరల్ సెక్రటరీ గా కె నవీన్, జాయింట్ సెక్రటరీ గా నర్మద ,కోశాధికారిగా సాధన పల్లి సతీష్ ,స్పోరట్స్ అండ్ కల్చరర్ గా తిరుమలరావు,లైబ్రరీ కార్యదర్శి గా రెహమతా ఎన్నిక యినట్లు తెలిపారు. అధ్యక్ష పదవి కోసం జరిగిన ఎన్నికలో కోట దేవదానం కు 37 ,చైతన్య కు 31 ,జయరాజ్ కు 18 మధ్య ఓట్లు పడగా దేవదానం ప్రెసిడెంట్ 6 ఓట్ల మెజారిటీతో అధ్యక్ష పదవికి ఎన్నికయినారన్నారు.నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన దేవదానం కు న్యాయవాదులు శుభాకాంక్షలు తెలిపారు.హైకోర్టు న్యాయవాది కృష్ణమాచారీ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమంలో అన్నదానం

**మధిర, మార్చి 31 (మనం న్యూస్):** వైయస్సార్ తెలంగాణ పార్టీ మధిర నియోజకవర్గ ఇన్చార్జ్ దొంతమాల కిషోర్ కుమార్( కే కే డీ) పుట్టినరోజు సందర్భంగా ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమంలో వృద్ధులకు మతిస్థిమితం కోల్పోయిన వారికి కేకు కత్తిరించి పండ్లు మరియు మహోన్నతమైన అన్నదానం నిర్వహించారు వారి అభిమానులు. ఈ సందర్భంగా ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమానికి అంబులెన్స్ వాహనాన్ని అందించి ఎన్నో




సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పేదలకు ఎంతో సేవ చేస్తున్న కే కే డికి అభినందనలు తెలియజేస్తూ అన్నదానం నిర్వహించిన వారి అభిమానులకు ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమం నిర్వాహకులు దోర్నాల రామకృష్ణ జ్యోతి ఆర్కే కృతజ్ఞతలు తెలియజేశారు.

# గాలి వానకు స్వాగతం ద్వారం నేలమట్టం

**భద్రాచలం, మార్చి 31 (మనం న్యూస్):** భద్రాచలంలోని కూనవరం రోడ్డులో సిఆర్పిఎఫ్ క్యాంపు వద్ద శ్రీరామనవమి ఉత్సవాలకు కట్టిన స్వాగత ద్వారం గాలివానకు కూలిపోయింది. రాత్రి 7 గంటల వరకు ఎవరు



పట్టించుకోవడం లేదు. ఇది జాతీయ రహదారి కావడం వల్ల అతివేగంతో వచ్చే వాహనాలు చూసుకోకుండా వేగంగా వస్తే ప్రమాదాలు జరిగే వీలుంది. వెంటనే ఆలయ సిబ్బంది ఈ స్వాగత ద్వారాన్ని పక్కకు తీపించాలి స్థానిక ప్రజలు కోరుతున్నారు

# బిజెపి నూతన కార్యాలయాన్ని వర్చువల్ పద్ధతిలో ప్రారంభించిన జేపీ నడ్డా

- భవిష్యత్తులో భావితరాలు, యువతరాలు కోసం బీజేపీ పార్టీ కార్యాలయాలు
- మహబూబాబాద్, డోర్నకల్ నియోజకవర్గాలలో బీజేపీ జెండా ఎగురవేస్తం
- మాజీ ఎంపీ, బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు గరికపాటి మోహన్‌రావు

**మహబూబాబాద్ టౌన్, మార్చి 31 (మనం న్యూస్) :** మహబూబాబాద్ జిల్లా నూతన కార్యాలయ ప్రారంభ మహోత్సవ సమావేశంలో విశిష్ట అతిథి మాజీ ఎంపీ, బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు గరికపాటి మోహన్ రావు , మాజీ మంత్రివర్యులు రవీందర్ , జిల్లా ఇంఛార్జి కట్ట సుధాకర్ తో కలిసి పాల్గొన్న బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు జాటోతు హుస్సేన్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గరికపాటి మాట్లాడుతూ పార్టీకి ఆఫీస్ ఉండాలని ఉద్దేశంతో ఒక ఎకరా స్థలంలో ఒక కోటి రూపాయలు వెచ్చించి ఆఫీసు నిర్మాణం జరిగిందన్నారు. మహబూబాబాద్ పార్టీ కార్యాలయం పచ్చని పొలాల మధ్య ఆహ్లాదకరంగా ఉందని ప్రకృతి ఆశీర్వాదం మాకు కలుగుతుందని 2024 లో మళ్లీ మోడీ ప్రధానమంత్రిగా తిరిగి వస్తారని వచ్చే 8, 9 నెలల్లో ఎన్నికలు రాబోతున్నందున బూత్ కమిటీల నుంచి యువతకు ప్రాధాన్యం కల్పించాలని ఆయన కోరారు యువనాయకత్వం ప్రజల్లో ఉత్సాహంగా పనిచేస్తుందని పార్టీలో యువ నాయకులు చాలామంది ఉన్నారని యువతకు అవకాశం ఎక్కువ కల్పించాలని ఆయన కోరారు అలాగే బీజేపీ ప్రతినిధులు కేంద్రం నుంచి వచ్చే సంక్షేమ పథకాలను కరపత్రాల ద్వారా ఇంటింటికి అందజేయాలని ఆయన నాయకులను కోరారు. మాజీ ఎంపీ రవీంద్ర నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో దుష్టపాలన జరుగుతుందని లక్షల కోట్ల అవినీతికి కేసీఆర్ ప్రభుత్వం అడ్డగా మారిందని కేసీఆర్ రాష్ట్రంలో దోచుకుంటుంటే మంత్రులు జిల్లాలో ఎమ్మెల్యేలు నియోజకవర్గంలో దోచుకుంటున్నారని గడిచిన తొమ్మిది ఏళ్లలో 22 లక్షల కోట్లు దుర్వినియోగం కాగా ఏడు లక్షల కోట్లు కేసిఆర్ ఖర్చు పెట్టిండని మిగతా 15 లక్షల కోట్లు కేసిఆర్ జేబులోకి వెళ్లినాయని, అలానే ట్విట్టర్ పిట్ట కేటీఆర్ టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజ్ ను డాక్టర్ ప్రీతి మరణం కూడా చిన్న విషయమని కొట్టి పారేస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రామచంద్ర రావు , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాచకొండ కొమరయ్య ,జిల్లా ప్రధాన కార్యదర్శిలు వల్లబు వెంకన్న ,చెల్పూరి వెంకన్న ,చీకటి మహేష్ ,జిల్లా ఉపాధ్యక్షులు మేరెడీ సురేందర్ , పాపారావు , జిల్లా కోశాధికారి శ్యాంసుందర్ , సింగారపు సతీష్ ,యువమోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి, ఎంపిటిసి మధన్ నాయక్ , గిరిజన జిల్లా మోర్చా అధ్యక్షులు రాంబాబు , మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు ఇందు భారతి , యువ మోర్చా జిల్లా అధ్యక్షులు సిరికొండ సంపత్,మండలాల అధ్యక్షులు ఆకుల శ్రీనివాస్ ,మోతీలాల్ ,నవీన్, నరసింహారెడ్డి , చందు రాజు,నగేష్ ,నాగరాజు , యువమోర్చా నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య భీమా పథకాన్ని వినియోగించుకోవాలి

- డోర్నకల్ మండలం బిజెపి పార్టీ అధ్యక్షుడు బసాని నగేష్

**డోర్నకల్, మార్చి 31 (మనం న్యూస్) :** ఆయుష్మాన్ భారత్ ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన పథకాన్ని వినియోగించుకోవాలని బిజెపి మండల అధ్యక్షుడు భాసాని నగేష్ కోరారు. డోర్నకల్ మండల కేంద్రంలోని వెన్నారం గ్రామంలో ఆయుష్మాన్ భారత్ పథకాల గురించి వాటి ప్రాముఖ్యత గురించి ఈ సందర్భంగా తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం ఈ పథకం బాధ్యతలను రాష్ట్రాల వారిగా రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పచెప్పిందని ఇప్పటికే ఈ పథకం చాలా రాష్ట్రాల్లో అమలవుతుందని తెల్ల రేషన్ కార్డు కలిగి ఉన్న అందరికీ ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. ఉచితంగా కార్పొరేట్ వైద్య సదుపాయం ఆరోగ్య శ్రీ పథకం ద్వారా పొందవచ్చని అన్నారు ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలో అప్పటి దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ రాజశేఖర్ రెడ్డి రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టారని, ఇప్పటికీ అదే పేరుతో తెలంగాణ రాష్ట్రంలో అమలవుతుందని ఈ పథకం ద్వారా తెలంగాణ రాష్ట్రంలో 949 చికిత్సలు ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పొందుతున్నారని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్ పథకం ద్వారా 1350 రకాల చికిత్సలకు ప్రభుత్వ మరియు ప్రైవేటు రంగాల ఆసుపత్రిలో ఉచితంగా చేయించుకునే విసులుబాటు ఉంటుందని తెలియజేశారు. ఆయుష్మాన్ భారత్ పథకం ద్వారా ఐదు లక్షల వరకు వైద్యం పొందవచ్చని తెలియజేశారు.

# జయశంకర్ విగ్రహ ప్రతిష్టాపనకు భూమి పూజ

**పెద్దవంగర, మార్చి 31 (మనం న్యూస్) :** తెలంగాణ జాతిపిత యావత్తు రాష్ట్ర ప్రజలకు ఆదర్శంగా నిలిచిన ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ విగ్రహ ప్రతిష్టాపనకు భూమి పూజ చేశారు. శుక్రవారం రోజున మండల కేంద్రంలో గ్రామపంచాయతీ ముందు విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు విగ్రహ నిర్మాణ అధ్యక్షులు బోగోజు భద్రయ్య చారి నిర్మాణ సారధ్యంలో పాలకుర్తి దేవస్థాన కమిటీ చైర్మన్ వెనుకదాసుల లక్ష్మీ రామచంద్రయ్య శర్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా భద్రయ్య చారి మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహ ప్రతిష్టించడం విశ్వకర్మ జాతి ఔన్నత్యాన్ని పెంపొందించడం అని అన్నారు. విగ్రహ దాత తహసిల్దార్ రమేష్ బాబు, స్టాండ్ దాత రవీందర్ రెడ్డి విగ్రహ ఏర్పాటులో వారి వంతు కృషి చేస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విశ్వబ్రాహ్మణుల సంఘం అధ్యక్షులు తంగళ్ళపల్లి మల్లికార్జున చారి, గౌరవ సలహాదారు విశ్వనాధుల జ్ఞానేశ్వర చారి, పెద్దవంగర అధ్యక్షులు బోగోజు రత్న విలాచారి, డాక్టర్ సంకపల్లి రవీందర్ రెడ్డి, డా,, ఎల్ వెంకటరామిరెడ్డి, డా,, అప్పలశెట్టి నాగవాణి మహబూబాబాద్ జిల్లా చైల్ పర్సన్ చైర్మన్, పోలోజు సోంబ్రహ్మచారి, తేలుకుంట్ల నరేంద్రా చారి, బోగోజు వీరాచారి,ఉపేంద్ర చారి, గుగ్గిళ్ళ సాయికిరణ్, స్థానిక ఎంపీటీసీ ఏదునూరి శ్రీనివాస్, మండలం పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్, నాయకులు శ్రీరాం సుధీర్, తదితరులు పాల్గొన్నారు.



# ప్రగతి సీడ్స్‌తో రైతులకు అధిక దిగుబడి

**మహబూబాబాద్ టౌన్, మార్చి 31 (మనం న్యూస్) :** మహబూబాబాద్ జిల్లా శివారులోని ఏబి ఫంక్షన్ హాల్లో ప్రగతి సీడ్స్ అండ్ ఫెర్టిలైజర్స్ వారు రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు మిర్చి పంటలో వచ్చే నల్లి నివారణకు అలాగే అధిక దిగుమతులు సాధించడానికి ఏ రకం విత్తనాలు , ఫెర్టిలైజర్స్ వాడాలి అని అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రగతి సీడ్స్ ఎండి తిరుమల రావు మాట్లాడుతూ ప్రగతి సీడ్స్ వారి ప్రియస్విని డబుల్ టు డబుల్ టు వాడి దిగుబడి సాధించిన రైతులు తమ అనుభవాలను మిగతా రైతులతో పాలు పంచుకున్నారు అని అదేవిధంగా వేరే విత్తనాలు వాడినప్పుడు రైతులు పడ్డ కష్టాలను కూడా చెప్పారు. ఈ కార్యక్రమం కి మహబూబాబాద్ జిల్లాలోని వివిధ మండలాల నుండి రైతులు భారీగా తరలివచ్చారు.

# మనం మహబూబాబాద్

# కామ్రేడ్ నిమ్మగడ్డ బేబక్క ఆశయాలను కొనసాగిద్దాం

**కొత్తగూడ, మార్చి 31 (మనం న్యూస్) :** కామ్రేడ్ నిమ్మగడ్డ సరోజన అలియాస్ బేబక్కసంతాప సభల కార్యక్రమల్లో భాగంగా కొత్తగూడలో సీపీఐ ఎంల్ న్యూ డెమోక్రసీ కామ్రేడ్ పాలడుగు కృష్ణ స్మారక భవనం లో బేబక్క చిత్రపటానికి పువ్వులు వేసి శ్రద్ధాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈసందర్భంగా పి ఓ డబ్ల్యూ (పిఓడబ్ల్యూ )రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఆగబోయిన నర్సక్క మాట్లాడుతూ కామ్రేడ్ బేబక్క తన చిన్న వయసు నుండి విప్లవోద్యమంలో పనిచేస్తూ అంచలంచలుగా ఎదుగుతూ ఏజెన్సీ ఆదివాసి గిరిజన ప్రాంతంలో పనిచేసి ఆదివాసి గిరిజన బడుగు బలహీన పేద వర్గాల కోసం సమాజం లో స్త్రీలు ఎదురుకొంటున్న సమస్య లపై పోరాటం చేసిందన్నారు. ఏప్రిల్ 6కొత్తగూడ లో జరుగు బేబాక్క సంతాప సభను ప్రజలు అధిక సంఖ్యలోపాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. ఈయొక్క కార్యక్రమం లో పార్టీ నాయకులు గట్టి సురేందర్ యాదగిరి యుగేందర్ బూర్క బుచ్చిరాములు ఇఫ్ట్ ఏరియా కమిటీ కార్యదర్శి పసునూరి రాజమల్లు శ్రీశైలం చేరాలు పూర్ణచందర్ జిట్టబోయిన రామచంద్రు భద్రజీ ఐలబోయిన నరేష్ కల్తీ రాజేందర్ పాల్గొన్నారు.



# ఏప్రిల్ 2న ములుగులో జరిగే బీజేపీ బూత్ కార్యకర్తల సమ్మేళనం విజయవంతం చెయ్యండి

**కొత్తగూడ, మార్చి 31 (మనం న్యూస్) :** ఏప్రిల్ 2న ములుగు నియోజకవర్గం లోని లీలా గార్డెన్ లో జరిగే బీజేపీ బూత్ కార్యకర్తల సమ్మేళనం ను విజయవంతం చెయ్యాలని బీజేపీ పాలసీ రీసర్చ్ రాష్ట్ర ఇంచార్జి భూక్య. రాజు నాయక్ పిలుపునిచ్చారు. కొత్తగూడ మండల కేంద్రం లో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి తోటకూరి. మధు అధ్యక్షతన జరిగిన సమావేశం లో పాల్గొన్న బీజేపీ పాలసీ రీసర్చ్ రాష్ట్ర ఇంచార్జి భూక్య. రాజు నాయక్ మాట్లాడుతు పార్టీని బూత్ స్థాయి నుండి బలోపేతం చెయ్యడమే లక్ష్యంగా ములుగు జిల్లా కేంద్రం లో ఏప్రిల్ 2న లీలా గార్డెన్ లో జరిగే బూత్ కార్యకర్తల సమ్మేళనం ను పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరు అయి విజయవంతం చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కరీంనగర్ ఎంపీ బండి. సంజయ్ , బీజేపీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి తరుణ్ చూగ్, బీజేపీ రాష్ట్ర సంఘటన కార్యదర్శి సునీల్ బన్సల్, మాజీ రాజ్యసభ సభ్యులు,బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు గరికపాటి. మోహన్ రావు, మరియు జాతీయ నాయకులు, రాష్ట్ర నాయకులు పెద్ద ఎత్తున హాజరు అవుతున్నారని. తెలిపారు. .ఈ కార్యక్రమం బీజేపీ ములుగు నియోజకవర్గ నాయకుడు భూక్య. జవహర్ లాల్, బీజేపీ ములుగు అసెంబ్లీ కన్వీనర్ సిరికొండ.బలరాం, బీజేపీ గిరిజన మోర్చా వనభందు సెల్ రాష్ట్ర కన్వీనర్ బోడ.నవీన్ నాయక్, బీజేపీ జిల్లా కార్యదర్శి భూపతి. తిరుపతి, బీజేపీ గిరిజన మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఈసం. నరేష్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి వజ్జ. రవి,గిరిజన మోర్చా మండల అధ్యక్షులు గుగులోత్. రూప్ల నాయక్ ,సీనియర్ నాయకులు సిరబోయిన. యాకయ్య, మోకాళ్ళ.శివకుమార్,మాలోత్. రావాజీ నాయక్, బానోత్. హరిలాల్ నాయక్, కొత్తగూడ బూత్ అధ్యక్షులు గంగాపురం. బిక్షపతి,ఈసం. రామస్వామి, అశోక్, పెనుక. రామయ్య,తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ సత్యాగ్రహ సంకల్ప దీక్ష

**మహబూబాబాద్ టౌన్, మార్చి 31 (మనం న్యూస్) :** మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ (ఓబీసీ) అధ్యక్షులు మేకల వీరన్న యాదవ్ అధ్వర్యంలో సత్యాగ్రహ సంకల్ప దీక్ష చేపట్టారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో రాహుల్ గాంధీ లోక్ సభ సభ్యత్వం రద్దు చేయడాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఓబిసి,ఎస్సీ,ఎస్టీ మహిళా కాంగ్రెస్,కిసాన్ సెల్, యూత్ కాంగ్రెస్,ఎన్.యస్.యు.ఐ , వి.యన్.టి.యు.సి. అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో సంకల్ప దీక్ష చేపట్టారు. డా'తేజవత్ బెల్లయ్య నాయక్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు నునావత్ రాధ ,ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు ప్రసాద్ నాయక్ ,కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు తోట వెంకన్న ,మాజీ జడ్పీటీసీలు హెచ్.వెంకటేశ్వర్లు ,జిన్నారెడ్డి పద్మజ వెంకటేశ్వర్లు ,ఎంపీటీసీల రాష్ట్ర ఫోరం కార్యదర్శి పెరుమాండ్ల గుట్టయ్య గౌడ్ , యస్ టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి గుగులోత్ వెంకట్ నాయక్ పాల్గొన్నారు.

